రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టింది

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

3rd ANNIVERSARY CELEBRATIONS

గత రెండు సవత్సరాలుగా ఆదరించిన
పాఠకులకు, ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు,
మిత్రులకు కృతజ్ఞతలు
ఎడిటర్ - చల్లా శ్రీకాంత్,
చీఫ్ ఎడిటర్ - చల్లా శ్రీనివాసరావు

RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 117 | బుధవారం 24 - 12 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 117 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 24 WEDNESDAY DECEMBER 2025 PAGES : 8 Rs :2-00

ఐటీ విప్లవం తర్వాత క్వాంటం విప్లవం.. దానికి ఏపీనే నాయకత్వం: సీఎం చంద్రబాబు

- అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్న సీఎం
- వచ్చే రెండేళ్లలో ఏపీలోనే క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు ఉత్పత్తి చేస్తామని ప్రకటన
- లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయాలనేది ప్రభుత్వ ప్రణాళిక అన్న చంద్రబాబు
- విశాఖ డేటా సెంటర్ల గ్లోబల్ హబ్‌గా మారుతోందని వ్యాఖ్య
- క్వాంటం, ఏఐ, గ్రీన్ హైడ్రోజన్‌తో ఫ్యూచర్ రెడీ ఏపీ నిర్మాణమని వెల్లడి



అమరావతి: "క్వాంటం టాక్ బై సీఎం సీబీఎన్" కార్యక్రమంలో సీఎం చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగం చేశారు. క్వాంటం టెక్నాలజీ, భారత విజ్ఞాన చరిత్ర, దేశ-రాష్ట్ర భవిష్యత్ ఆర్థిక దిశపై సమగ్రంగా వివరిస్తూ, అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజెంటేషన్ ద్వారా క్వాంటం ప్రోగ్రామ్‌లోని కీలక అంశాలను వివరించిన సీఎం, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉన్నట్లే.. భారత్‌కు క్వాంటం వ్యాలీగా అమరావతి

25 ఏళ్ల క్రితమే ఐటీ విజన్ రూపొందించి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేసిన చంద్రబాబు, అదే తరహాలో ఇప్పుడు క్వాంటం రంగంలోనూ ముందడుగు వేస్తున్నామని చెప్పారు. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉన్నట్లే, భారత్‌కు క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతామని ప్రకటించారు. విజ్ఞానం భారతీయుల డీఎన్ఏలోనే ఉందని, క్రీస్తుపూర్వం 2500 నాటికే అర్బన్ ప్లానింగ్, జీరో ఆవిష్కరణ, అడ్వాన్స్డ్ అస్ట్రానమీ వంటి రంగాల్లో భారత్ ప్రపంచానికి దారి చూపిందని వివరించారు.ఒకప్పుడు ప్రపంచ జీడీపీలో 40 శాతం వాటా భారత్‌దేనని, 'బంగారు పిచ్చుక'గా పేరొందిన దేశం ఇప్పుడు ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. హరిత విప్లవం, పారిశ్రామిక విప్లవం తర్వాత టెక్నాలజీ ఆధారిత సేవల రంగంలో భారత్ విప్లవం సాధించిందని చెప్పారు. గూగుల్‌కు సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్‌కు సత్య నాదెళ్ల, ఐబీఎంకు అరవింద్ కృష్ణ వంటి భారతీయులే నాయకత్వం వహించడం దేశ ప్రతిభకు నిదర్శనమన్నారు.

ఇప్పటికే క్వాంటం స్కిల్ ప్రోగ్రామ్‌కు 54 వేల మంది రిజిస్ట్రేషన్

ఏపీ అభివృద్ధి ప్రణాళికలను వివరించిన సీఎం, అమరావతిని నాలెడ్జ్ ఎకానమీ, క్వాంటం వ్యాలీగా, తిరుపతిని స్పేస్ సిటీగా, విశాఖను డేటా సెంటర్ల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. వచ్చే రెండేళ్లలో అమరావతిలోనే క్వాంటం కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తి ప్రారంభిస్తామని, లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే క్వాంటం స్కిల్ ప్రోగ్రామ్‌కు 54 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం యువత ఆసక్తికి నిదర్శనమన్నారు.

ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు

క్వాంటం కంప్యూటింగ్ వైద్యం, విద్యుత్, వ్యవసాయం, వాతావరణ అంచనాలు, మెటీరియల్స్ డిస్కవరీ వంటి రంగాల్లో మానవాళికి విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని చెప్పారు. ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు ఇస్తామని గతంలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసిన సీఎం.. క్వాంటం టెక్నాలజీ ద్వారా దీనిని ఎవరైనా అందిపుచ్చుకుంటే వారికి వందకోట్లు ఇస్తామన్నారు. 'ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్'ను భారతీయులు అందిపుచ్చుకోవాలని, ఏపీ ఏ టెక్నాలజీ విప్లవానికైనా నాయకత్వం వహిస్తుందన్నారు. విద్యార్థులు ఈ విజన్‌ను అందిపుచ్చుకుంటే భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం: బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

(బాపట్ల), డిసెంబర్ 23:విద్యారంగంపై ఉన్న శ్రద్ధతో విద్యార్థు లకు మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలన్న ఏకైక లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ అన్నారు. గత ఏడాది ఏడవ తేదీన మెగా పేరెంట్స్ మీట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు బాపట్ల పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలో గత వైసిపి ప్రభుత్వం తరగతి గదుల నిర్మాణం అసంపూర్తిగా నిర్మించింది. పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునాదులకే పరిమితమైన ఈ పాఠశాల నిర్మాణం పనులను బాధ్యతతో కూటమి ప్రభుత్వం పూర్తి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఏడాది తిరగకముందే మున్సిపల్ ఉన్నత పాఠశాల నూతన తరగతుల నిర్మాణం , కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ వంటి సౌకర్యాలను సుమారు రెండు కోట్ల రూపాయలతో కల్పించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి , రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి పాల్గొని ప్రసంగించారు. మంగళవారం సాయంత్రం మున్సిపల్ ఉన్నత పాఠశాల నూతన తరగతి గదుల భవన నిర్మాణం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకులకు ఉద్యోగ కల్పన, వేగేశన ఫౌండేషన్ ద్వారా సమాజసేవ కార్యక్రమాలు నిర్వహించటం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. విద్యార్థులకు నోటు, పాఠ్యపుస్తకాలు అందజేయటం బాధ్యత అని పేర్కొన్నారు. ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన ఎంతోమంది పూర్వ విద్యార్థులు అనేక రంగాల్లో ఉన్నత స్థానాలు ఎదగటం బాపట్ల పట్టణానికి గర్వకారణమన్నారు. భవిష్యత్తులో కూడా బాపట్ల మున్సిపల్

ఉన్నత పాఠశాల పురోభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన తరగతి గదుల భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ, మానవ వనరుల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్, కేంద్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సభలో విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరంలో జిల్లాలోని ఎస్ ఎస్ సి విద్యార్థులు 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను అనుసరించి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మరో విశిష్ట అతిథి బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక మున్సిపల్ పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులు చదివి ఉన్నత స్థాయిలో ఎదగటం సంతోషదాయకమన్నారు. వివిధ హోదాల్లో ఉన్నత పదవుల్లో మున్సిపల్ పాఠశాలకు చెందిన చెందిన పూర్వ విద్యార్థులు ఉండటం గర్వకారణం అన్నారు. బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో అధునాతన వసతులతో నూతన తరగతి గదుల భవన నిర్మాణం ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలోనే మరి ఎక్కడా లేని విధంగా మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సాంకేతికపరమైన సదుపాయాలు కల్పించడం ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి గర్వకారణంగా నిలవాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే నరేంద్రవర్మ పుస్తకాలు అందజేశారు. సభలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు, డిఇఓ డి. శ్రీనివాస సింగ్,పాఠశాల హెచ్ఎం డి. రాజశ్రీ, ఎస్ఎంసి చైర్మన్ నాగలక్ష్మితదితరులు మాట్లాడారు. బాపట్ల ఆర్డిఓ గ్లోరియా, బాపట్ల తహసిల్దార్ షేక్ సలీమా ,మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, నియోజకవర్గం పరిశీలకులు సాంబిరెడ్డి, జనసేన పార్టీ పరిశీలకులు శివన్నారాయణ, టిడిపి నేతలు కొల్లూరు వెంకట్రావు, సత్యనారాయణ, మస్తాన్ ఫరీద్, విజయ రాఘవేంద్ర, ధారా అశోక్, సూరగని శేఖర్, నాటక అకాడమీ స్టేట్ డైరెక్టర్ మందపాటి ఆంధ్రయ, అల్లం గోపి, నర్రా ఆంజనేయులు, భోగి రెడ్డి రమేష్ రెడ్డి, భీమా లీలా కృష్ణ, గిరిజారాణి, ఝాన్సీ, రాణి తదితరులు పాల్గొన్నారు.

తమిళనాడులో ఎన్నికల సంక్రాంతి.. పొంగల్ కానుక ప్రకటించిన ప్రభుత్వం

న్యూఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తమిళనాడు సర్కారు వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి సంక్రాంతి కానుక ప్రకటించింది. ఎన్నికల ముంగిట వస్తున్న పండుగ కావడంతో ఈసారి పొంగల్ కానుక భిన్నంగా ఉండనుంది. పొంగల్ సందర్భంగా తమిళనాడులోని రేషన్ కార్డుదారులకు నగదు, నిత్యావసరాలతో పాటు ఓ ధోతి, చీర కూడా ఇవ్వనున్నట్లు పేర్కొంది. తమిళనాడు పొంగల్ గిఫ్ట్ పథకం 2026 లో భాగంగా అర్హులైన ప్రతీ కుటుంబానికి రూ.3 వేల నగదుతో పాటు గిఫ్ట్ హ్యాంపర్‌ను అందించనున్నట్లు తెలిపింది. జనవరి రెండవ వారంలో సీఎం ఎంకే స్టాలిన్ ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు సమాచారం. పంపిణీ ప్రక్రియను సులభతరం చేయడానికి జనవరి మొదటి వారంలో రేషన్ షాపు సిబ్బంది ఇంటింటికీ తిరిగి టోకెన్లు పంపిణీ చేస్తారు. దానిపై పేర్కొన్న తేదీ, సమయం ఆధారంగా లబ్ధిదారులు రేషన్ షాప్ లకు వెళ్లి పొంగల్ కానుక అందుకోవచ్చని తమిళనాడు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

పొంగల్ గిఫ్ట్ లో ఏముంటాయంటే..

ఒక కిలో బియ్యం, కిలో చక్కెర, ఒక పొడవాటి చెరుకు గడ, ధోతీ, చీర, జీడిపప్పు, ఎండు ద్రాక్ష, యాలకులతో పాటు రూ.3 వేల నగదు.

వైకుంఠ ద్వార దర్శనాలపై వదంతులు నమ్మొద్దు: టీటీడీ చైర్మన్ స్పష్టత

- డిసెంబర్ 30, 31, జనవరి 1న ఈ-డిప్ టోకెన్లు ఉన్నవారికే దర్శనం
- జనవరి 2 నుంచి 8 వరకు టోకెన్లు లేనివారికి సర్వదర్శనం
- టోకెన్లు లేకున్నా తిరుమలకు రావొచ్చని స్పష్టం చేసిన టీటీడీ

అమరావతి: తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను భక్తులు నమ్మవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. దర్శనాల షెడ్యూల్‌పై ఆయన స్పష్టతనిస్తూ, భక్తులు ఎలాంటి అపోహలకు గురికావొద్దని కోరారు.డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీల్లో ఈ-డిప్ టోకెన్లు ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆ మూడు రోజుల్లో టోకెన్లు లేని వారికి దర్శనం ఉండదని, అయితే జనవరి 2 నుంచి 8 వరకు సర్వదర్శనం క్యూలైన్ల ద్వారా దర్శించుకోవచ్చని తెలిపారు.టోకెన్లు లేని భక్తులు తిరుమలకు రావొద్దని చెప్పే అధికారం ఎవరికీ లేదని ఆయన తేల్చిచెప్పారు. దర్శనం లేనప్పటికీ, తిరుమల క్షేత్రానికి వచ్చే భక్తులను ఎవరూ అడ్డుకోరని భరోసా ఇచ్చారు. నకిలీ దర్శనం టికెట్ల అమ్మకాల వంటి ఘటనల నేపథ్యంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, భక్తుల రద్దీని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు బీఆర్ నాయుడు వివరించారు. మంత్రుల సబ్ కమిటీ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భక్తులందరూ టీటీడీ సూచనలు పాటిస్తూ సంయమనంతో వ్యవహరించి, ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకోవాలని ఆయన కోరారు.

సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారు: బొత్స సత్యనారాయణ

- పీకుడు భాష ప్రజలకు ఉపయోగపడదన్న బొత్స
- ప్రభుత్వం ఫెయిల్ అయిందని వ్యాఖ్య
- ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు

అమరావతి: మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో పీకుడు డైలాగులు వినిపించవచ్చని, కానీ, ఇలాంటి డైలాగులు ప్రజలకు ఉపయోగపడవని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీల పీపీపీలపై మాట్లాడితే చర్యలు ఉంటాయంటూ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో మరోసారి వైసీపీ అధికారంలోకి రాదని జోస్యం చెబుతున్నారని విమర్శించారు. పీకుడు భాష డైలాగులకు పనికొస్తాయే కానీ, ప్రజలకు ఎంత మాత్రం ఉపయోగపడదని అన్నారు. చేవ, సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారని, చేతలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గోతులు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని... అయితే, అది ఏ సంవత్సరమో ఆయన చెప్పలేదని బొత్స ఎద్దేవా చేశారు. ఎదుటి వ్యక్తిని తూలనాడటం రాజకీయాల్లో మంచిది కాదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఫెయిల్ అయిందని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ మారు వేషాల్లో వెళ్లి పరిశీలిస్తే ప్రజల సమస్యలు వారికి అర్థమవుతాయని చెప్పారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

జాబ్ మేళాతో యువతకు ఉపాధి అవకాశాలు

రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 23ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 30 తేదీన బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నందు నిర్వహించే జాబ్ మేళా గోడ పత్రికను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జాబ్ మేళాలు ద్వారా ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలియచేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారిణి యం .మాధవి, ప్లేసెమెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, రవి కిరణ్ ఏ డి యస్ డి (ఇంచార్జ్) హారిక సౌగంధి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయమే రైతులకు లాభసాటి

రాయల్ జర్నలిజం (భట్టిప్రోలు), డిసెంబర్ 23:ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులకు అలవాటు చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటం ద్వారా పేదరికం తగ్గించవచ్చునని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ఎన్ ఎఫ్ ఏ బి వి శ్రీనివాస్ అన్నారు. భట్టిప్రోలు మండల సమాఖ్య కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక మండల సమాఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తహసిల్దార్ మేక శ్రీనివాసరావు, ఎంపీడీవో సాతులూరి వెంకట రమణ, ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణలు పాల్గొనగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులకు చేరువ చేయడంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,డి ఆర్ డి ఎ –వెలుగు, వ్యవసాయ శాఖ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో ముఖ్యంగా 365 రోజులు భూమిపై పంటలు ఉండాలని, పంట వైవిధ్యత లో భాగంగా కంచ పంటలు,అంతర పంటలు సాగు చేయాలని,దేశీయ సొంత విత్తనాలను విత్తుకోవాలని తెలిపారు. తేలికపాటి దుక్కులు దున్నాలని, భూమిలో సూక్ష్మక్రిముల వ్యాప్తికి పిఎండిఎస్ సాగు చేయాలని,జీవ ఉత్ప్రే రకాలైన ఘన,ద్రవ జీవామృతాలను వాడాలనన్నారు. పురుగులు, తెగుళ్ల నియంత్రణకు ఔషధ గుణాలున్న ఆకులతో తయారు చేసిన కషాయాలు వాడాలని, మొక్క పెరుగుదలకు , పూత, పిందే బాగా రావడానికి కోడిగుడ్డు, నిమ్మరసం ద్రావణం,చేప,బెల్లం ద్రావణం వాడాలని తెలియజేశారు. వెలుగు ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కుటుంబాలు వ్యవసాయం ప్రధాన జీవనోపాధిగా చేసుకొని జీవిస్తున్నాయని, ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులకు అలవాటు చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుట ద్వారా పేదరి కాన్నీ తగ్గించవచ్చని తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణకు,మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, భూమి ఆరోగ్యం మెరుగుపరచడానికి, ప్రకృతి విపత్తుల నుండి పంటలను రక్షించుకోవడానికి ఉన్న ఏకైక మార్గం ప్రకృతి వ్యవసాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఆదర్శ రైతులు పానుగంటి సూరిబాబు, కాట్రగడ్డ శ్రీనివాసరావులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల ఎఫ్ ఎం టి లు దోవ ఝాన్సీ రాణి,బాలాజీ సురేష్, వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్స్, కె.రజిని కుమారి,పి నరేంద్ర,హానుకు వి ఏ ఏ లు,వీహెచ్ఏ లు,సి డి ఐ రత్న కిషోర్ మండల సమాఖ్య ప్రతినిధులు, ధనలక్ష్మి , గ్రామ సమైక్య ప్రతినిధులు, యానిమేటర్స్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి వినియోగదారుడు తూనికలు, కొలతలపట్ల అవగాహన కలిగి ఉండాలి

రాయల్ జర్నలిజం (కర్లపాలెం), డిసెంబర్ 23:ప్రతి వినియోగదారుడు తూనికలు, కొలతలపట్ల అవగాహన కలిగి ఉండాలి అని బాపట్ల జిల్లా తూనికల కొలతల అసిస్టెంట్ కంట్రోలర్ పి.లిల్లీ అన్నారు. మంగళవారం కర్లపాలెం జాతీయ రహదారి ప్రక్కన గల భారత్ పెట్రోల్ బంకు నందు జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా లీగల్ మెట్రాలజీ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ వినియోగదారుల అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లీగల్ మెట్రోలజి ఆఫీసర్ లిల్లీ మాట్లాడుతూ పెట్రోలు డీజిల్ కొనుగోలు చేసే ప్రతి వినియోగదారుడు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు .భారత్ పెట్రోల్ బంక్ సేల్స్ ఆఫీసర్ కొనాల్,బాపట్ల, చీరాల లీగల్ మెట్రొలజీ ఇన్స్పెక్టర్ లు రామదాసు, నాగేశ్వరావు, పలు పెట్రోలింగ్ కార్పొరేషన్ డీలర్లు పివి సురేష్ ,జై భారత్ రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

చర్మ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చెవిరెడ్డి... ఆసుపత్రికి తరలింపు



అమరావతి: లిక్కర్ స్కాం కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. జైల్లో ఉన్న ఆయన పలు ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. కొంత కాలంగా ఆయన చర్మ సంబంధింత వ్యాధితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే విషయాన్ని జైలు అధికారులకు ఆయన తెలియజేశారు. దీంతో, ఈ విషయాన్ని జైలు అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆదేశాల మేరకు చెవిరెడ్డిని జైలు సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆయనకు వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం మళ్లీ జైలుకు తరలించారు. ప్రస్తుతం చెవిరెడ్డి ఆరోగ్యం బాగుందని అధికారులు వెల్లడించారు.మరోవైపు, గత నెల కూడా వైద్య పరీక్షల నిమిత్తం చెవిరెడ్డిని ఆసుపత్రికి తీసకెళ్లారు. వెరికోస్ వెయిన్స్ తో బాధపడుతున్న ఆయనను ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు.

రైతుల దళారీల దోపిడీ నుంచి విముక్తి చేసిన రైతు బాంధవుడు చరణ్ సింగ్

రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 23:
రైతుల శ్రమ దళారీల దోపిడీకి గురికాకూడదని అవిశ్రాంతంగా పోరాడి, రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించాలని ఆశించి రైతాంగ సంక్షేమ కోసం పోరాటం చేసిన రైతు బాంధవుడు, భారతరత్న, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ అని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ఇంచార్జ్ డాక్టర్ ఎస్.ఆర్. కోటేశ్వరరావు అన్నారు. రైతు బాంధవుడు, భారతరత్న,మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం జాతీయ రైతు దినోత్సవం వ్యవసాయ కళాశాలలో నిర్వహించబడిన జాతీయ రైతు దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లో జమీందారీ వ్యవస్థను రద్దు చేయడంలో కీలక పాత్ర వహించడమేకాక పట్వారీ సమ్మె కేసుల పట్ల కూడా ఆయన ఎంతో కఠినంగా వ్యవహరించి రైతుల పక్షాన నిలిచారన్నారు. భారతదేశంలో కనీస మద్దతు ధర వ్యవస్థకు పునాది వేసిన ప్రధాన వ్యక్తిగా చరిత్రలో నిలిచారన్నారు. న్యాయమైన రైతు సేకరణ ధరల కోసం వాదించడం, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ బిల్లు (1938) ను ప్రవేశపెట్టడం, దుర్భిక్ష పరిస్థితులలో న్యాయమైన సేకరణకు పట్టుబట్టడం, మార్కెట్ అస్థిరతల నుండి రైతులను రక్షించడానికి కనీస అమ్మకపు ధర ను అధికారికంగా ప్రకటింపజేయటం లో ముఖ్యమైన పాత్ర పోషించారని తెలిపారు. తొలుత చరణ్ సింగ్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ అధికారులు డా.ఎం.రమాదేవి, డా.బి.రవీంద్ర రెడ్డి, డా.ఎస్.కె. అబ్దుల్ సలాం, డా.జి.విజయ్ కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ముందస్తు చర్యలు

- ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి
- నేషనల్ హైవేపై రోడ్డు భద్రత నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

రాయల్ జర్నలిజం (మార్టూరు), డిసెంబర్ 23:
నేషనల్ హైవేపైకి ప్రవేశించే ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. డిసెంబర్ 23 మంగళవారం బాపట్ల జిల్లాలోని ఎన్ హెచ్ –16 పరిధిలో మార్టూరు, జె. పంగులూరు, మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బ్లాక్ స్పాట్స్‌ను, గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశాలను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, ఎన్ హెచ్ ఎ ఐ , టోల్ ప్లాజా, రోడ్ సేఫ్టీ అధికారులు, స్థానిక పోలీస్ అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ పరిశీలించారు. జిల్లా పరిధిలో జాతీయ రహదారి 16పై ఉన్న బ్లాక్ స్పాట్స్, తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను, రోడ్డు ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి, ఆ ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ రహదారి పై మార్టూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తాతపూడి, రాజుపాలెం క్రాస్ రోడ్డు, కొలల పూడి, అమరావతి స్పిన్నింగ్ మిల్, జె.పంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అలవలపాడు క్రాస్ రోడ్డు, ముప్పవరం సాయిబాబా గుడి, మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వెంకటాపురం క్రాస్ రోడ్డు, తిమ్మన్నపాలెం క్రాస్ రోడ్డు, మేదరమెట్ల గ్రామం, గ్రోత్ సెంటర్ లను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. నేషనల్ హైవేపైకి ప్రవేశించే ప్రతి వాహనదారుడు నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. హైవేపై ఏర్పాటు చేసిన బ్యారికేడ్లను తొలగించడం లేదా దాటి రావడం ప్రాణాంతకమైన చర్య మరియు శిక్షార్హమని, నేషనల్ హైవేపైకి ప్రవేశించే ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. టోల్ ప్లాజాలు, పార్కింగ్ ఏరియాలు, అప్రోచ్ రోడ్లు, తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. జె.పంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అలవలపాడు క్రాస్ రోడ్డు వద్ద హెల్మెట్ ధారణ పై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ లను అందజేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇచ్చిన సూచనల మేరకు జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యలలో భాగంగా ఎన్‌హెచ్–16పై ట్రాన్స్‌పోర్ట్ శాఖ, స్థానిక పోలీసులు, టోల్ ప్లాజా అధికారులతో కలిసి బాపట్ల జిల్లా పరిధిలోని మార్టూరు, జె. పంగులూరు, మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌ల పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా గత కొద్ది రోజులుగా జిల్లాలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేక బృందాలలో స్థానిక పోలీసులు, జాతీయ రహదారికి చెందిన సిబ్బంది, టోల్ ప్లాజా సిబ్బంది కలిసి విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారు రోడ్డు సేఫ్టీకి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. రాబోయే రోజులలో అవగాహన కార్యక్రమాలతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్ కూడా నిర్వహించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డీఎస్పీ ఎండి. మెయిన్, చీరాల అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, ఎన్ హెచ్ ఎ ఐ టీమ్ లీడర్ ఆర్. సురేష్ బాబు, ఎన్ హెచ్ ఎ ఐ సేఫ్టీ ఆఫీసర్ ఎస్.కే.బాసిత్, స్థానిక సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

రాష్ట్ర త్రోబాల్ పోటీలకు బాపట్ల జట్టు

రాయల్ జర్నలిజం (కర్లపాలెం), డిసెంబర్ 23పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెంలో జరిగిన త్రోబాల్ పోటీలలో బాపట్ల డివిజన్ ఉపాధ్యాయ జట్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనదని యాజలి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుగుణమణి తెలియజేశారు. మంగళవారం జరిగిన త్రోబాల్ ఫైనల్ పోటీలలో చీరాల ఉపాధ్యాయ మహిళా జట్టుపై బాపట్ల డివిజన్ మహిళా ఉపాధ్యాయ జట్టు ప్రతిభకనబరచి జనవరి 3, 4 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలలో వీరు పాల్గొంటారు. త్రోబాల్ లో ప్రతిభకనబరిచిన ఉపాధ్యాయులు బి.సుగుణమణి, కె.జి.ఎల్ మాదవీలత, ఎం.వీరజ్యోతి, డి.సుభాషిణి, ఎన్ .రంజిత, బి.వరలక్ష్మి, ఎన్ నాగమల్లేశ్వరి, ఎం.మెర్సీ, వై.లక్ష్మీ భవాని,శ్రావణి, వాణి, ఇ.కొటేశ్వరమ్మ, పి.కొటేశ్వరమ్మ మొత్తం 13 మందిలో 8 మంది యాజలి హైస్కూల్ ఉపాధ్యాయులు, 6 మంది మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అందరు కర్లపాలెం మండలం ఉపాధ్యాయులు కావడం విశేషం. రాష్ట్ర పోటీలలో కూడా ప్రతిభకనబరచి విజయం సాధించాలని మండలం లోని ఉపాధ్యాయులు కోరుతూ అభినందనలు తెలియజేసినట్లు ప్రధానోపాధ్యాయులు సుగుణమణి తెలియజేశారు.

గిరిజన కుటుంబాల వారికి కనీస సౌకర్యాలు కల్పించాలి

రాయల్ జర్నలిజం (కర్లపాలెం), డిసెంబర్ 23:గిరిజన కుటుంబాల వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ కరెద్దుల సురేష్ అన్నారు.కర్లపాలెం పంచాయతీ తారకరామానగర్ సమీపంలోని రాజశేఖర్ రెడ్డి నగర్ కాలనీను బాపట్ల జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జి.అబ్బి రాజశేఖర్ రెడ్డి కాలని సందర్శించారు. వారి సమస్యలనీ అడిగి తెలుసుకొన్నారు.త్రాగునీరు, విద్యుత్,రోడ్డు, విద్య,స్థలాలు లేని వారికి స్థలాలు ,వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు.కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఇక్కడ ఉండలేకపోతున్నామని ఆయన దృష్టికీ తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంక్షేమ సంఘం నాయకులు చిన్నపోతుల హరిబాబు,కరెద్దుల ప్రసాద్,మొగలి మధు,కాలనీ వాసులు కోటపాటి రాజు,దేవరకొండ నాగేశ్వరావు, కట్టా వెంకటేశ్వర్లు, బాలిక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలతోనే యువత కు బంగారు భవిష్యత్: శాయన సంధ్య సన్మాన సభలో వక్తలు

మచిలీపట్నం : నైతిక విలువలతోనే యువతకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని పలువురు వక్తలు ఉద్ఘాటించారు.శాయన వీరభద్రయ్య- వీర రాఘవమ్మ సేవా సమితి అధినేత రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శాయన సుశీల రావు కుమార్తె శాయన సంధ్య(అమెరికా డెలాస్) సన్మాన కార్యక్రమం మంగళవారం ఉదయం మచిలీపట్నంలోని ఆర్కే కళాశాలలో ఘనంగా జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్కే కళాశాల అధినేత డీసీఎంఎస్ చైర్మన్ జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ ఇతరులకు సాయం చేస్తే కలిగే సంతృప్తిని మించినది జీవితంలో మరేదీ లేదన్నారు. ఇతరులకు సాయం చేయాలనే తత్వం మనిషికి వున్న గుణాలలో అన్నిటికంటే గొప్ప గుణమన్నారు విద్యార్థులు చదువుతోపాటు సాయం చేసే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు .ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగినా తండ్రి ఆశయాలకు అనుగుణంగా పేద విద్యార్థులకు సాయం చేసేందుకు ముందుకు వచ్చిన శాయన సంధ్య మహిళా సమాజానికి ఆదర్శవంతంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రముఖ న్యాయవాది మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. మంచి పనులు పట్ల శ్రద్ధ వహిస్తూ చెడును విస్మరిస్తూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. చిన్నతనం నుంచి క్రమశిక్షణతో పెరిగి అమెరికాలో ఉన్నత శిఖరంలో ఉన్న శాయన సంధ్య నేటి బాలికలకు ఆదర్శం కావాలన్నారు. ప్రతిభ గల పేద విద్యార్థులకు సాయం చేస్తున్న సాయన సుశీలరావు ఆశయాలకు అనుగుణంగా ఆయన కుమార్తె సంధ్య సహకరించడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. గత కొన్నేళ్ళుగా ప్రతినెలా ఇరువురు ప్రతిభ గల పేద విద్యార్థులకు ప్రోత్సహక నగదు బహుమతులు అందిస్తున్న సుశీలరావుకు తన వంతుగా ఆర్థిక తోడ్పాటు అందిస్తున్న సంధ్య గొప్ప గుణవంతురాలు అన్నారు .ఆమె చేతుల మీద ఈరోజు మచిలీపట్నం ఆర్కే కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థి పి వెంకట రమణకు అలాగే విజయనగరంలో బీటెక్ చదువుతున్న మచిలీపట్నంకు చెందిన విద్యార్థిని ఆరేపి వాసవికి తలో అయిదు వేల రూపాయలు చొప్పున నగదు బహుమతులు అందించడం హర్షణీయమన్నారు. సన్మాన గ్రహీత శాయన సంధ్య మాట్లాడుతూ అన్నిటికంటే చదువు మనిషికి మంచి పవర్ లాంటిదన్నారు . చదువు అనే పవర్ వుంటే అది మనిషి ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు .మంచి చదువు జీవితంలో రాణించడానికి అనుకున్నది సాధించడానికి దోహదపడుతుందన్నారు. ఏ బ్యాక్ గ్రౌండ్ లేకపోయినా చదువు అనే బ్యాగ్రౌండ్ ఉంటే వారి ఎదుగుదలను ఎవరు ఆపలేరన్నారు . విద్యార్థుల దగ్గర ఎడ్యుకేషన్ అనే పవర్ ఉంటే వారికి మరే బ్యాగ్రౌండ్ అవసరం లేదన్నారు. ఎడ్యుకేషన్ బ్యాక్ గ్రౌండ్ ఒకటే మనిషి సక్రమంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు . అందుకనుగుణంగా విద్యార్థులు తమవ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. మంచి పుస్తకాలు చదవడం మంచి భావాలను అలవరచుకోవడం ద్వారా అది సాధ్యపడుతుందన్నారు. మీరంతా బాగా చదవాలని మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా సంధ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాయన సుశీల రావు,సచాయ్ హోటల్ అధినేత బండి సత్యనారాయణ, ఆర్కే కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ, సీనియర్ జర్నలిస్టు కె వి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు అనుమతి మంజూరు చేసి ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టరు

మచిలీపట్నం : జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల అనుమతులు మంజూరు చేసి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని మీకోసం సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల, పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశం నిర్వహించి వివిధ అంశాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సింగిల్ డెస్క్ పాలసీ కింద పరిశ్రమలు నెలకొల్పేందుకు 1496 దరఖాస్తులు రాగా అందులో 1217 ఆమోదించారని ఒకటే తిరస్కరి ంచారని, ఇంకనూ 278 దరఖాస్తులు అపరిస్కృతంగా ఉన్నాయన్నారు. అందులో ప్రధానంగా తూనికలు కొలతల శాఖలో అత్యధికంగా 245 ఉన్నాయని, కాలుష్య నియంత్రణ మండలి లో 16, ఉన్నాయని, ఏపీఐఐసీలో 9 ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించి అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 2036 దరఖాస్తులు అందగా ఇప్పటివరకు 790 దరఖాస్తులకు ఆర్థిక సహాయం మంజూరు చేశారని, మిగిలిన దరఖాస్తులను కూడా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ర్యాంపు కార్యశాలల పైన కూడా ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. పీఎంఈజీపి పథకం కింద ఈ సంవత్సరం 162 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు కేవలం 43 యూనిట్లకు మాత్రమే బ్యాంకులు ఆర్థిక సహాయం మంజూరు చేయడం సరైనది కాదని స్పష్టం చేస్తూ ఇకనైనా వేగవంతం చేయాలని బ్యాంకర్లకు సూచించారు ఇటీవల విశాఖపట్నంలో జరిగిన భాగస్వామ్య సదస్సులో అంగీకార ఒప్పందాలు కుదిరిన 14 కంపెనీ కు సంబంధించి పరిశ్రమలను నెలకొల్పుటకు సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు ఈ సందర్భంగా మండలి 23 ఎం ఎస్ ఎం ఈ.పరిశ్రమలకు సంబంధించి 88.16 లక్షల రూపాయలను పెట్టుబడి రాయితీ, తిరిగి చెల్లింపు వడ్డీ రాయితీ, తిరిగి చెల్లింపు విద్యుత్తు రాయితీల కింద ప్రోత్సాహకాలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంజూరు చేసింది.ఈ సమావేశంలో డిఐసి జిఎం ఆర్ వెంకటరావు డిఆర్డిఏ పిడి హరినాథ్ ఏపీఐఐసీ జెడ్ ఎం బాబ్జి బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర బాబు, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ వెంకటేశ్వరరావు, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి, ఎల్డీఎం రవీంద్రారెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి విక్టర్ బాబు తూనికలు కొలతల తనిఖీ అధికారి ఈశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

భీమవరంలో జిల్లా కలెక్టరేట్ అధికారులను కలిసిన ది భీమవరం ప్రెస్ క్లబ్ సభ్యులు

భీమవరం

పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ అధికారులను ది భీమవరం ప్రెస్ క్లబ్ అసోసియేషన్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అలాగే జిల్లా ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమారావు ను కలిసి సమస్యలను వివరించడం జరిగింది. ముందుగా జిల్లా రెవెన్యూ అధికారి బి. శివన్నా రాయణ రెడ్డికి పాత్రికేయులు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు డి. సత్య నారాయణ (మా టీవీ సత్తిబాబు) మాట్లాడుతూ ది భీమవరం జర్నలిస్ట్ అసోసియేషన్ ఏర్పడి గత మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఈ ఏడాది నాలుగో సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. ఇప్పుడు నూతన కమిటీ ఏకగ్రీవంగా అసోసి యేషన్ సభ్యుల సమక్షంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా పశ్చిమగోదా వరి జిల్లాలో కొంతమంది జిల్లా ప్రభుత్వ అధికారులను మర్యాద పూర్వకంగా కలిసి విలేకరులకున్న సాధక బాధకాలను వివరించామన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలను, సమాచారాన్ని అందించాలని కోరమన్నారు. దీనిపై జిల్లా రెవెన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి వెంటనే సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయంలో మరో జిల్లా అధికారి, అడిషనల్ ఎస్పీ ఏ. భీమారావునీ మర్యాదపూర్వకంగా కలిసి వారికి వినతిపత్రాన్ని ఇచ్చామన్నారు.ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు చెప్పారు.ఈ కార్యక్రమం లో కమిటీ ఉపాధ్యక్షులు కోయ పద్మా రావు, గూడూరు చక్రవర్తి, సెక్రెటరీలు జుత్తిగ చక్రవర్తి, కె. బాలు, జాయింట్ సెక్రెటరీలు ఐ వి ఏస్. సురేష్, ఏ. వెంకటేశ్వరరావు (ఆదిత్య బాబి), ఎన్. శ్రీరామ్, బి క్రాంతి, ట్రెజరర్ ఏ కె శర్మ, కార్యవర్గ సభ్యులు పి. గోపి, బి రాజేష్, కే. మహేష్, ఎం. ఏసు పాదం, పిఎస్. ప్రసాద్ , వై.చిట్టి బాబు, ఎం. కిరణ్, వై. రాజేష్ , పి. చంద్రశేఖర్, టి కృష్ణ పాల్గొన్నారు.

భీమవరం లో ఘనంగా ది కాస్మో పాలిటన్ క్లబ్ 43 వ వార్షికోత్సవ వేడుకలు

భీమవరం డిసెంబర్ 23

స్థానిక భీమవరం రెండవ పట్టణం కాస్మోపాలిటన్ క్లబ్ 43వ వార్షికోత్సవ వేడుకలు అదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ఎన్నికల కార్యాచరణ పై ప్రకటనవిడుదల చేశారు. కాస్మోపాలి టన్ క్లబ్ అధ్యక్షులు అల్లూరి పద్మరాజు సభాధ్యకులుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ క్లబ్, తన వార్షికోత్సవాన్ని పురస్క రించుకుని ఏర్పాటు చేసిన కార్యక్ర మాలు సభ్యులను, వారి కుటుంబ సభ్యులను విశేషంగా జరిగాయని ఆయన అన్నారు.భీమవరం పట్టణ సామాజిక అభివృద్ధిలో మరియు స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందిం చడంలో కాస్మోపాలిటన్ క్లబ్ పోషిస్తున్న పాత్ర

అభినందనీయమని కొనియాడారు. గడిచినఏడాది కాలంలో క్లబ్ చేపట్టిన అభివృద్ధి పనులను, సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయనీ అన్నారు. అనంతరం ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడలు క్రికెట్, షిటిల్ బ్యాట్మింటన్, క్యారంబోర్డ్, టెన్నిస్ వంటి ఆటల్లో విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు ముదునూరి సుబ్బరాజు, కార్యదర్శులు పెన్మెత్స వెంకట రామరాజు, వి.వి.యస్. సుబ్రహ్మణ్య వర్మ, సహాయ కార్యదర్శి కురిశేటి సత్యనారాయణమూర్తి, కోశాధికారి కోసూరి వెంకటరాజు, సభ్యులు రుద్రరాజు సుబ్బరాజు, రుద్రరాజు సాయిరామరాజు, దంతులూరి కోటేశ్వరరా జు, అల్లూరి శ్రీనివాస్, ముదునూరి రాజేంద్ర ప్రసాదరాజు, తటవర్తి రాజు, పట్టణ ప్రముఖులు కనకరాజు సూరి, పేరిచర్ల విజయ నరసింహారాజు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మాడసాని అధ్వర్యం లో జాతీయ రహదారి అష్టదిగ్బంధం...



రాయల్ జర్నలిజం (బాపట్ల)డిసెంబర్ 23: ఓ మెరైన్ పరిశ్రమ వలన తమ గ్రామాలు అనేక విధాలుగా కలుషితమవుతున్నాయని మాడసాని బాలాజీ ఆధ్వర్యంలో 216 జాతీయ రహదారిని అష్టదిగ్బంధనం చేశారు. కర్లపాలెం మండలం తిమ్మారెడ్డి పాలెం జాతీయ రహదారిపై మూడు గంటల పాటు గ్రామస్తులను ముందుకు నడిపించి రాస్తారోకో చేశారు. సుమారు మూడు కిలోమీటర్ల మేర జాతీయ రహదారి ట్రాఫిక్ జాం కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి రాస్తారోకో చేయడం మంచి పద్ధతి కాదని వెంటనే విరమించాలని పోలీసులు కోరినప్పటికీ తమ సమస్యను తక్షణమే పరిష్కరిస్తే విరమిస్తామని నాయకుడు బాలాజీ పోలీసులకు చెప్పారు. మెరైన్ కంపెనీ వలన తిమ్మారెడ్డి పాలెం, దమ్మనవారిపాలెం, మోటుపాలెం, బోలైపాలెం గ్రామాలలో నీరు కలుషితమై పశువులు ఇబ్బంది పడుతున్నాయని,నీరు రంగు మారుతుందని జాతీయ రహదారిపై మూడు గంటల పాటు ఆందోళన చేశారు. పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడి తమ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ తమ వద్దకు వచ్చే అంతవరకు జాతీయ రహదారిపై ఆందోళనను విరమింప చేయమని తేల్చి చెప్పారు. మూడు గంటల పాటు పోలీసులు రాస్తారోకోను ఆపివేయాలని జాతీయ రహదారి నిబంధనల ప్రకారం రహదారిపై చేయడం చట్టపరంగా నేరమన్నారు.తహసిల్దార్ షాకీర్, ఎంపీడీవో శ్రీనివాసరావు సంఘటన ప్రదేశానికి చేరుకుని త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మూడు గంటల అనంతరం రాస్తారోకోను బాలాజీ ఆధ్వర్యంలో విరమింప చేశారు.

ప్రేమ, కరుణ, శాంతికి నిలువుటద్దం క్రీస్తు సందేశం.... వేగేశన



రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 23: ప్రేమ, సహనం, సోదరభావమే క్రైస్తవ మతం యొక్క పరమార్థమని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. సోమవారం రాత్రి బాపట్ల పట్టణంలోని టీచర్స్ కాలనీలో బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరియు బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి, క్రైస్తవ మత పెద్దల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "యేసుక్రీస్తు బోధనలు కేవలం ఒక మతానికి పరిమితం కాదని, అవి ప్రపంచ శాంతికి మార్గదర్శకాలని" కొనియాడారు. సమాజంలో వెనుకబడిన, పేద వర్గాల పట్ల క్రీస్తు చూపిన ప్రేమను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరుల సమస్యలను తన ద ృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముఖ్యంగా చర్చిల మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. బావుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాజశేఖర్ బాబు అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ ఇలాంటి సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ సందరరేగా పాస్టర్లు క్రైస్తవ సంఘ పెద్దలు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ని ఘనంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో బాపట్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివ ృద్ధి చెందాలని, ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కాలనీ వాసులతో పాటు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి క్రైస్తవ సోదరులు, మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా పాడిన క్రిస్మస్ గీతాలు మరియు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబుతో పాటు, పట్టణ ప్రముఖులు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు వివిధ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. చివరగా ఎమ్మెల్యే స్వయంగా చిన్నారులకు బహుమతులు పంపిణీ చేసి వారితో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమం బాపట్ల పట్టణంలో పండుగ వాతావరణాన్ని నింపింది.

దొంగతనం చేశావంటూ తప్పుడు కేసు..

హైదరాబాద్: వరంగల్‌లో పోలీసుల అక్రమ అరెస్టులు, తప్పుడు కేసుల వ్యవహారం కలకలం రేపుతోంది. వ్యక్తిగత కక్షతో అమాయకులను వేధించిన ముగ్గురు అధికారులపై డీజీపీ కఠిన చర్యలు తీసుకున్నారు. మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ అక్రమాలపై విచారణ జరిపి, ఏసీపీ, ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్‌లను సస్పెండ్ చేశారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గతంలో జరిగిన అక్రమ అరెస్టులు, తప్పుడు కేసుల వ్యవహారం ఇప్పుడు పోలీస్ శాఖలో తీవ్ర కలకలం రేపుతోంది. విధి నిర్వహణలో అత్యుత్సాహం ప్రదర్శిస్తూ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న ముగ్గురు పోలీసు అధికారులపై రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్‌రెడ్డి కఠిన చర్యలు తీసుకున్నారు. ప్రజలకు రక్షణగా నిలవాల్సిన పోలీసులే భక్షకులుగా మారి అక్రమ కేసులతో అమాయకులను ఇబ్బందులకు గురిచేసిన ఉదంతం వరంగల్‌లో వెలుగుచూసింది. మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో జరిగిన వరుస అక్రమాలపై విచారణ జరిపిన ఉన్నతాధికారులు.. బాధ్యులైన అప్పటి ఏసీపీ నందిరాం నాయక్, ఇన్‌స్పెక్టర్ టి. గోపిరెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ విఠల్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.వరంగల్‌కు చెందిన ఒక వ్యక్తిపై వ్యక్తిగత కక్ష సాధింపులో భాగంగా సదరు అధికారులు అత్యంత నీచమైన పద్ధతిలో ప్రవర్తించారు. బాధితుడు ఒక ఇంట్లోకి ప్రవేశించి దోపిడీకి పాల్పడ్డాడంటూ గతేడాది మట్టెవాడ స్టేషన్‌లో తప్పుడు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించేందుకు సిద్ధమయ్యారు. అయితే, పోలీసులు ఆరోపిస్తున్న సమయంలో తాను అసలు ఘటనా స్థలంలోనే లేనని, తనపై అక్రమంగా కేసు పెట్టారని బాధితుడు ఆధారాలతో సహా హైకోర్టును ఆశ్రయించారు.బాధితుడు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన గౌరవ హైకోర్టు.. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్‌ను ఆదేశించింది. ఒక ఐపీఎస్ అధికారి ఆధ్వర్యంలో జరిగిన అంతర్గత విచారణలో దిగ్భ్రాంతికరమైన విషయాలు బయటపడ్డాయి. కేవలం ఒక్క కేసు మాత్రమే కాకుండా.. ఈ అధికారులు సుమారు 10 నుంచి 15 వరకు తప్పుడు కేసులు నమోదు చేసి పలువురిని వేధించినట్లు విచారణలో వెల్లడైంది. దీంతో ముగ్గుర్ని డీజీపీ సస్పెండ్ చేశారు. సస్పెన్షన్ వేటు పడిన సమయంలో వీరు వేర్వేరు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. నందిరాంనాయక్ ప్రస్తుతం ములుగు సైబర్ క్రైమ్ డీఎస్పీగా ఉన్నారు. గోపిరెడ్డి వరంగల్ సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తుండగా.. విఠల్ పరకాల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్నారు. డీజీపీ తీసుకున్న ఈ నిర్ణయంతో వీరిని తక్షణమే విధుల్లో నుంచి తొలగించి, హెడ్ క్వార్టర్స్‌కు రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు.రక్షక భట నిలయాలు ప్రజలకు రక్షణగా ఉండాలి కానీ.. ఇలా ప్రైవేట్ వ్యక్తుల సెటిల్మెంట్లకు వేదికలుగా మారడం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరం. పోలీసు వ్యవస్థపై ప్రజలకు ఉండే గౌరవం, నమ్మకం ఇలాంటి అధికారుల వల్ల దెబ్బతింటోంది. అధికార గర్వంతో చట్టాన్ని వంచించే ప్రయత్నం చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని ఈ సస్పెన్షన్ వేటు ఒక హెచ్చరికగా నిలుస్తుంది. పోలీస్ శాఖలో పారదర్శకతను పెంచడానికి, ఇలాంటి అవినీతి, అక్రమ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారానే సామాన్యులకు న్యాయం జరుగుతుంది.

తెలంగాణలో మరో 131 సహకార సంఘాలు..

హైదరాబాద్: తెలంగాణలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల విస్తరణకు శ్రీకారం చుట్టింది. కొత్త మండలాల్లో 131 సంఘాల ఏర్పాటుకు సహకార శాఖ సిఫార్సు చేసింది. దీంతో రైతులకు రుణ సదుపాయం, విత్తనాలు, ఎరువుల పంపిణీ మరింత చేరువ కానుంది.తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. రాష్ట్రంలోని రైతులకు రుణ సదుపాయం, విత్తనాలు, ఎరువుల పంపిణీని మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న కొత్త ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు ప్రక్రియకు సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో మోక్షం లభించనుంది. కొత్త మండలాల్లో మొత్తం 131 కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని సహకార శాఖ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ముఖ్యమంత్రి ఆమోదం లభించిన వెంటనే ఈ సంఘాలు కార్యరూపం దాల్చనున్నాయి.రాష్ట్రంలో ప్రస్తుతం 908 సహకార సంఘాలు అందుబాటులో ఉన్నాయి. అయితే, వీటి విస్తరణలో తీవ్రమైన అసమానతలు నెలకొన్నాయి. కొన్ని చోట్ల రెండు గ్రామాలకు ఒక సంఘం ఉంటే.. మరికొన్ని చోట్ల 30 గ్రామాలకు కలిపి ఒకటే సంఘం ఉంది. సభ్యత్వ పరంగా కూడా ఒక సంఘంలో కేవలం 500 మంది ఉంటే, మరికొన్నింటిలో వేల సంఖ్యలో రైతులు ఉన్నారు. ప్రస్తుతం 81 మండలాల్లో ఒక్క సహకార సంఘం కూడా లేకపోవడం గమనార్హం. ఈ వ్యత్యాసాలను గమనించిన ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో అధ్యయనం చేపట్టింది. 31 జిల్లాల నుండి వచ్చిన 204 ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం.. అర్హత గల 131 ప్రాంతాలను తుది జాబితాకు ఎంపిక చేశారు.తెలంగాణలో 2013 తర్వాత కొత్తగా ఒక్క పీఏసీఎస్ కూడా ఏర్పాటు కాలేదు. 2019, 2022లో కేంద్ర ప్రభుత్వ నూతన సహకార విధానం కింద ప్రయత్నాలు జరిగినప్పటికీ అవి కార్యరూపం దాల్చలేదు. ప్రతి గ్రామంలో ఒక సహకార సంఘం, మత్స్య లేదా పాల ఉత్పత్తిదారుల సంఘం ఉండాలన్న కేంద్రం సూచనలకు అనుగుణంగా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కొత్తగా ప్రతిపాదించిన 131 సంఘాలు కలిస్తే.. రాష్ట్రంలో మొత్తం పీఏసీఎస్‌ల సంఖ్య 1,039కి చేరుకుంటుంది. ఈ కొత్త సంఘాల ఏర్పాటు ప్రక్రియ పూర్తయిన తర్వాత, రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంఘాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే పంట రుణాలు పొందే అవకాశం ఉంటుంది. సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల పంపిణీ జరుగుతుంది. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో పీఏసీఎస్‌లు కీలక పాత్ర పోషిస్తున్నందున, రైతులకు తమ పంటను అమ్ముకోవడం సులభతరమవుతుంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో సాగుతున్న పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణ వల్ల లావాదేవీల్లో పారదర్శకత పెరుగుతుంది. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు మంత్రిమండలి ఆమోదం కోసం ఎదురుచూస్తున్నాయి. కొత్త సంఘాలకు సిబ్బంది నియామకం, బడ్జెట్ కేటాయింపులు వంటి ప్రక్రియలు పూర్తయితే గ్రామీణ తెలంగాణలో సహకార రంగం కొత్త పుంతలు తొక్కనుంది.

బతికున్న తల్లి పేరుతో డెత్ సర్టిఫికెట్.. ఆస్తి కొట్టేసిన కొడుకు, మనోడికి తిక్క కుదిరింది

అమరావతి : బతికున్న తల్లి చనిపోయినట్లు నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి, ఆమె పేరుపై ఉన్న భూమిని కొడుకు అక్రమంగా అమ్మేసుకున్నాడు. ఆర్డీవో విచారణ చేపట్టి, వృద్ధురాలికి న్యాయం చేశారు. భూమి అమ్మకాన్ని రద్దు చేసి, తల్లి పేరును వెబ్‌ల్యాండ్‌లో తిరిగి నమోదు చేయాలని ఆదేశించారు. తల్లి సంరక్షణకు నెలనెలా రూ.15 వేలు చెల్లించాలని కొడుకును ఆదేశించారు. ప్రకాశం జిల్లాలో ఈ ఘటన జరిగింది. బతికున్న తల్లి చనిపోయినట్లు నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి.. ఆమె పేరుపై ఉన్న భూమిని కొడుకు అమ్మేసుకున్నాడు. ఈ వ్యవహారంపై వెంటనే రంగంలోకి దిగిన ఆర్డీవో విచారణ చేసి పాపం ఆ వృద్ధురాలికి న్యాయం చేశారు. ప్రకాశం జిల్లాలో జరిగిన ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. ముండ్లమూరు మండలం కొమ్మవరానికి చెందిన విప్పల రమాదేవి(83)కి ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. పిల్లలు ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆమె గుంటూరులోని వృద్ధాశ్రమంలో ఉంటున్నారు. ఆమెకు భర్త ద్వారా 1995లో తన స్వగ్రామంలో 1.96 ఎకరాల వ్యవసాయ భూమి (సర్వే నం.155/1లో) వచ్చింది. ఈ భూమి రెవెన్యూ అధికారులు ఆమె పేరు మీద వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేశారు.ఈ క్రమంలో రమాదేవి కొడుకు వేణుగోపాల్‌రెడ్డి ఆ భూమిని అక్రమంగా సొంతం చేసుకోవాలని పక్కాగా ప్లాన్ చేశాడు. రెవెన్యూ సిబ్బందితో కలిసి కుమ్మక్కై, తన తల్లి చనిపోయినట్లుగా నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలను సృష్టించాడు. ఆ తర్వాత, తల్లి పేరు మీద ఉన్న భూమిని తన పేరు మీదకు మార్చుకున్నాడు. ఈ అక్రమాన్ని ఆర్డీవో దృష్టికి వెళ్లడంతో విచారణ చేపట్టారు. విచారణలో వేణుగోపాల్‌రెడ్డి అక్రమాలకు పాల్పడినట్లు బయటపడింది.వేణుగోపాల్ రెడ్డి భూమిని అమ్మేయడంతో తల్లి రమాదేవి తన భూమిని కుమారుడు అక్రమంగా అమ్మేశాడని ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్నకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీ సువార్త, కమిటీ సభ్యులు రమాదేవికి అండగా నిలిచారు. ఈ భూమిని 2024లో సోము చిననాగిరెడ్డి అనే వ్యక్తికి విక్రయించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఆర్డీవో రంగంలోకి దిగారు. ఇరుపక్షాలను పిలిపించి విచారణ చేపట్టారు. విచారణలో, అమ్మకం జరిగినట్లు ఇద్దరూ అంగీకరించారు. దీంతో, ఆ అమ్మకపు దస్తావేజును రద్దు చేయాలని దర్శి సబ్ రిజిస్ట్రార్‌కు ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు. అలాగే వెబ్‌ల్యాండ్‌లో (భూమి వివరాలు నమోదు చేసే ఆన్‌లైన్ వ్యవస్థ) రమాదేవి పేరును తిరిగి నమోదు చేయాలని కూడా ఆర్డీవో ఆదేశించారు. సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం, తల్లి సంరక్షణ కోసం కుమారుడు ప్రతి నెలా రూ.15 వేలు చెల్లించాలని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. అంతేకాదు ఈ భూమి అక్రమ విక్రయానికి సహకరించిన తహసీల్దార్, వీఆర్వోలపై చర్యలు తీసుకుంటామని ఆర్డీవో లక్ష్మీప్రసన్న తెలిపారు. రమాదేవి బతికి ఉండగానే ఆమె చనిపోయినట్లు ధ్రువీకరణ పత్రాన్ని (డెత్ సర్టిఫికెట్) ఇచ్చిన రెవెన్యూ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు నివేదిస్తామని చెప్పారు. అయితే తల్లి ఆస్తి కొట్టేయడానికి ప్లాన్ చేసిన కొడుకు అంతా బానే మేనేజ్ చేశాడు.. కానీ చివర్లో అడ్డంగా దొరికిపోయాడు.

ఏపీలో వారికి గుడ్‌న్యూస్.. ఏకంగా 40శాతం రాయితీ, రూ.50వేలు కడితే చాలు.. త్వరపడండి

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యకారులకు శుభవార్త చెప్పింది! రాయితీపై వేట సామగ్రిని అందిస్తోంది. ఇంజిన్, వల, బోటు వంటివి విడివిడిగా యూనిట్లుగా పొందవచ్చు. అర్హులైన బోటు యజమానులు ఈ నెల 15 లోపు దరఖాస్తు చేసుకోవాలి. గతంలో ఆగిపోయిన పథకాలను మళ్లీ అమలు చేస్తూ, మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది ఈ ప్రభుత్వం. ఈ రాయితీలపై మరిన్ని వివరాలకు మత్స్యాశాఖను సంప్రదించండి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యకారులకు తీపికబురు చెప్పింది.. రాయితీపై వేట సామగ్రిని అందిస్తోంది. ఈ అవకాశాన్ని చాలామంది ఉపయోగించుకోగా.. అర్హులైన వారికి ఈ సామగ్రిని ఇచ్చే పనిలో ఉన్నారు. ఈ నెల 15 తేదీ వరకు అవకాశం ఉందని.. ఆలోపు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మత్స్యకారులు చేపల వేటపైనే ఆధారపడి జీవిస్తున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం కూడా ఇలాంటి రాయితీ పథకాలను అమలు చేసింది. కానీ గత ఐదేళ్లు ఈ పథకాలు ఆగిపోయాయి. మళ్లీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది.అప్పట్లో పీఎంఎంఎస్‌వై (ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన) కింద.. మత్స్యకారులకు అవసరమైన ఇంజిన్, తెప్ప, వల కలిపి ఒకే యూనిట్‌గా ఇచ్చేవారు. దీని ధర రూ.5 లక్షలు ఉంటే.. రూ.2 లక్షలు రాయితీ పోగా మత్స్యకారులు రూ.3 లక్షలు చెల్లించారు. చాలా మంది మత్స్యకారులు రూ.3 లక్షలు చెల్లించాలనడంతో ఈ పథకం వైపు మొగ్గు చూపలేదు. ఏపీ ప్రభుత్వం ఈ పథకంలో మార్పులు చేసింది.. మత్స్యకారులు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తోంది. మరో వారం గడువు ఉందని అధికారులు తెలిపారు. ఉదాహరణకు ఇటీవల.. 10 హెచ్‌పీ సామర్థ్యం గల బోట్ల ఇంజిన్ల పది యూనిట్ల విలువ 8.33 లక్షలు కాగా.. రాయితీ పోను మత్స్యకారులు 4.99 లక్షలు. ఒక్కో మత్స్యకారుడు సుమారు రూ.49,900 వరకు చెల్లించారు. ఇటీవల సముద్ర తీర గ్రామాల్లో ఎమ్మెల్యేల చేతుల మీదుగా ఈ ఇంజిన్లను మత్స్యకారులకు పంపిణీ చేశారు. ఇటీవల హోంమంత్రి వంగలపూడి అనిత పాయకరావుపేట, నక్కపల్లి మండలాలకు చెందిన మత్స్యకారులకు 40% రాయితీపై మోటార్ ఇంజిన్లు అందజేసిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకంలో భాగంగా.. కేంద్రంతో మాట్లాడి వల, ఇంజిన్, బోటు వంటివి విడివిడిగా యూనిట్లుగా అందించేలా ఏర్పాట్లు చేసింది. ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ అర్హులైన మత్స్యకారుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తోంది. ఇప్పటికే ఆయా జిల్లాల్లో మత్స్యకారులకు ఈ పథకం కింద ఇంజిన్లను పంపిణీ చేశారు. ఈ ప్రభుత్వ పథకం కింద రాయితీపై ఇంజిన్, వల, జీపీఎస్ వంటివి పొందాలంటే, దరఖాస్తుదారు బోటు యజమాని అయి ఉండాలి. అలాగే వారి బోటు లైసెన్స్ చెల్లుబాటులో ఉండాలి. జీపీఎస్ పరికరం కావాలనుకునేవారు.. ఇతర వేట సామగ్రితో కలిపి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న మత్స్యకారులు.. ఈ నెల 15వ తేదీలోపు తమ వాటా మొత్తానికి డీడీ తీయాలని సూచించారు అధికారులు. మరిన్ని వివరాలకు మత్స్యాశాఖ అధికారుల్ని సంప్రదించాలని సూచిస్తున్నారు.

టీటీడీ మాజీ చైర్మన్ డీకే ఆదికేశవులు కుమారుడు, కుమార్తె అరెస్ట్.. హత్య చేశారనే ఆరోపణలు!

అమరావతి : టీటీడీ మాజీ చైర్మన్ డీకే ఆదికేశవులు నాయుడు తనయుడు శ్రీనివాస్, కుమార్తె కల్పజ రియల్ ఎస్టేట్ వ్యాపారి రఘునాథ్ అనుమానాస్పద మృతి కేసులో సీబీఐ అరెస్టు అయ్యారు. ఆత్మహత్యగా చిత్రీకరించిన ఈ కేసులో నకిలీ స్టాంపులతో ఆస్తి రాయించుకున్నారనే ఆరోపణలున్నాయి. అప్పటి పోలీసు అధికారి మోహన్ కూడా అరెస్టు కావడం కలకలం రేపింది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.టీటీడీ మాజీ చైర్మన్, మాజీ ఎంపీ డీకే ఆదికేశవులు నాయుడు కుమారుడు డీఏ శ్రీనివాస్, కుమార్తె కల్పజ చిక్కుల్లో పడ్డారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి రఘునాథ్ అనుమానాస్పద మృతి కేసులో వీరిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. వీరిద్దరితో పాటుగా అప్పటి డీఎస్పీ మోహన్‌ను కూడా సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. 2019 మేలో బెంగళూరులోని వైట్ ఫీల్డ్ ప్రాంతంలో ఉన్న గెస్ట్‌హౌస్‌లో రఘునాథ్ ఉరి వేసుకున్న స్థితిలో కనిపించారు. అయితే తన భర్తను కిడ్నాప్ చేసి హత్య చేసి, ఆత్మహత్యగా చిత్రీకరించారని రఘునాథ్ భార్య మంజు బెంగళూరు హెచ్ఏఎల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో ఆదికేశవులు నాయుడు కుమారుడు శ్రీనివాస్‌తో పాటు దామోదర్, రామచంద్రయ్య, ప్రతాప్ అనే వ్యక్తుల పేర్లను ఆమె పేర్కొన్నారు. ఈ కేసులో నకిలీ స్టాంప్ పేపర్లను ఉపయోగించి రఘునాథ్ ఆస్తిని రాయించుకున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. చనిపోయిన రఘునాథ్ కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో భూముల వ్యాపారం చేసేవారు.అప్పట్లో ఈ కేసును అప్పటి ఇన్‌స్పెక్టర్ మోహన్ దర్యాప్తు చేసి.. రఘునాథ్‌ది ఆత్మహత్యే అని కోర్టుకు బీ-రిపోర్ట్ సమర్పించారు. ఆ వెంటనే రఘునాథ్ భార్య మంజుల హైకోర్టును ఆశ్రయించారు.. అక్కడ వాదనలు జరిగాయి. అయితే హైకోర్టు కేసు దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ కూడా ఆత్మహత్య అంటూ నివేదిక ఇవ్వడంతో, మంజుల మరోసారి హైకోర్టు ధర్మాసనాన్ని ఆశ్రయించగా.. రఘునాథ్ మృతిపై సీబీఐ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశించింది. ప్రస్తుతం సీబీఐ చెన్నై విభాగం ఆధ్వర్యంలో ఈ కేసు దర్యాప్తు జరుగుతోంది. ఈ దర్యాప్తులో భాగంగానే, ప్రస్తుతం డీఎస్పీగా ఉన్న మోహన్‌తో పాటు ఆదికేశవులు నాయుడు కుమారుడు శ్రీనివాస్, కుమార్తె కల్పజలను సీబీఐ అధికారులు అరెస్టు చేశారని సమాచారం.ఇదిలా ఉంటే.. ఈ కేసులో అరెస్టైన అప్పటి ఇన్స్పెక్టర్, ప్రస్తుత డీఎస్పీ మోహన్ రఘునాథ్ కేసును తప్పుదోవ పట్టించారనే ఆరోపణలు వచ్చాయట. అరెస్ట్ చేసిన ముగ్గుర్ని కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించడంతో హరప్పన అగ్రహారలోని సెంట్రల్ జైలుకు తరలించారు. డీకే ఆదికేశవులు నాయుడు కుమారుడు శ్రీనివాస్ ఎక్కువగా బెంగళూరులోనే ఉంటున్నారు.. ఆయన రియల్ ఎస్టేట్ సహా పలు వ్యాపారాలు చేస్తున్నారు. అయితే సీబీఐ అరెస్ట్ చేడయంతో ఒక్కసారిగా కలకలం రేగింది.

రఘురామ-పీవీ సునీల్ వివాదంలో బిగ్ ట్విస్ట్ లు..! ఏం జరగబోతోంది ?



అమరావతి : ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుకూ, ఐపీఎస్ పీవీ సునీల్ కుమార్ కూ మధ్య సాగుతున్న వార్ తాజాగా కీలక మలుపులు తిరుగుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో సీఐడీ కస్టడీలో తనను హింసించిన వ్యవహారంలో పీవీ సునీల్ పై చర్యలకు పట్టుబట్టి తాజాగా విచారణకు వెళ్లేలా చేసిన రఘురామరాజుకు అనంతరం బ్యాంకుల్ని మోసం చేసిన కేసులో సుప్రీంకోర్టు షాకిచ్చింది. దీంతో ఈ కేసులో ఆయనపై సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా పీవీ సునీల్ సోషల్ పోస్టులు పెట్టడం మొదలుపెట్టారు. ఈ వ్యవహారం తాజాగా మరో మలుపు తిరిగింది.గతంలో ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లిన వ్యవహారంలో తనను సస్పెండ్ చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు బ్యాంకుల్ని మోసం చేసిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రఘురామకృష్ణంరాజును సైతం పదవి నుంచి తప్పించాలని ఐపీఎస్ పీవీ సునీల్ కోరుతున్నారు. దీంతో రఘురామకృష్ణంరాజు భగ్గుమంటున్నారు. ఇదే అదనుగా పీవీ సునీల్ తన విమర్శల దాడిని మరింత తీవ్రతరం చేశారు. రఘురామను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో వరుసగా పోస్టులు పెడుతున్నారు. ఇందులో వాస్తవాలు, ఆధారాలు ఉన్నాయంటున్నారు. దీంతో రఘురామ రూటు మార్చారు. అఖిల భారత సర్వీసు అధికారుల నిబంధనలను ఉల్లంఘించి తనపై సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెడుతున్న పీవీ సునీల్ కుమార్ ను సర్వీస్ నుంచి తొలగించాలని కోరుతూ రఘురామకృష్ణంరాజు తాజాగా డీజీపీ హరీష్ గుప్తాకు లేఖ రాశారు. ఇందుకు ఆధారంగా పీవీ సునీల్ ఎక్స్ లో పెట్టిన పోస్టులు, వీడియోల్ని సమర్పించారు. దీంతో ఇప్పుడు పీవీ సునీల్ పై చర్యలు తీసుకునే విషయంలో బంతి డీజీపీ చేతుల్లోకి వెళ్లింది. అయితే పీవీ సునీల్ కుమార్ కు మద్దతుగా ఇప్పటికే దళిత సంఘాలు రంగంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో ఆయనపై చర్యలు తీసుకుంటే ఈ వ్యవహారం ఎక్కడికి వెళ్తుందో అన్న ఆందోళన వ్యక్తమవుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో ఎంపీగా ఎన్నికై ఆ తర్వాత జగన్ పై తిరుగుబాటు చేసి రెబెల్ ఎంపీగా పేరు తెచ్చుకున్న రఘురామకృష్ణంరాజు ఆ తర్వాత కూటమి తరఫున పోటీ చేసి టీడీపీ ఎమ్మెల్యే అయ్యారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ గా కూడా బాధ్యతలు చేపట్టారు. అయితే తాజా వివాదాలతో ఆయనపై చర్యలు తీసుకుంటే ఓ తలనొప్పి, వదిలేస్తే మరో తలనొప్పి అన్నట్లుగా ప్రభుత్వం కూడా ఇబ్బందులు ఎదుర్కొంటోంది

ఏపీలో జగన్ రప్పా.. రప్పాకు తొలి షాక్..!

అమరావతి :ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక వైసీపీ కార్యకర్తలు, నేతలు క్షేత్రస్థాయిలో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. దీంతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ తాను తిరిగి అధికారంలోకి రాగానే పార్టీ నేతల్ని, కార్యకర్తల్ని ఇబ్బందులు పెట్టిన వారిని వదిలిపెట్టబోననే సంకేతాలు ఇస్తున్నారు. దీంతో వైసీపీ క్యాడర్ లో మళ్లీ ఉత్సాహం మొదలైంది. ఆ ఉత్సాహం కాస్తా ఇప్పుడు మరింత పెరిగి వైఎస్ జగన్ పర్యటనల్లో రప్పా.. రప్పా అంటూ పోస్టర్లు పెట్టేవరకూ వెళ్లింది. తాజాగా జగన్ తెలంగాణ టూర్ లోనూ ఇవి కనిపించాయి.వైఎస్ జగన్ 2029లో అధికారంలోకి రాగానే రప్పా.. రప్పా నరుకుతాం అంటూ వైసీపీ కార్యకర్తలు, సానుభూతిపరులు తాజాగా రాష్ట్రంలో పలు చోట్ల పోస్టర్లు పెట్టడం మొదలుపెట్టారు. గతంలో జగన్ పల్నాడు టూర్ లో మొదలైన ఈ కల్చర్ ఇప్పుడు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో విస్తరిస్తోంది. దీంతో స్థానికంగా తమను ఇబ్బందులు పెడుతున్న టీడీపీ నేతల్ని వైఎస్ జగన్ అధికారంలోకి రాగానే రప్పా రప్పా నరుకుతామనే అర్థం వచ్చేలా పలువురు పోస్టర్లు పెడుతున్నారు. దీంతో ఈ వ్యవహారం టీడీపీ నేతల్ని ఆందోళనకు గురి చేస్తోంది.ఈ నేపథ్యంలో తాజాగా ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలలో ఇలాంటిదే రప్పా.. రప్పా ఫ్లెక్సీని స్థానిక వైసీపీ నేతలు, కార్యకర్తలు పెట్టారు. దీనిపై టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ద్వారకాతిరుమల మండలం రామసింగవరంలో ఏర్పాటు చేసిన ఈ ఫ్లెక్సీపై టీడీపీ ఫిర్యాదు అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. 2029 ఎన్నికల్లో 88 మ్యాజిక్ ఫిగర్ దాటగానే గంగమ్మ జాతరలో వేటతలలు నరికినట్లు రప్పా, రప్పా నరుకుతాం ఒక్కొక్కడిని అంటూ ఏర్పాటు చేసిన ఈ ఫ్లెక్సీపై కేసు నమోదు చేశారు. ఈ ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన ఆరుగురితో పాటు ప్రింట్ చేసిన రాయల్ ఫ్లెక్సీ దుకాణంపైనా కేసు పెట్టారు. షాపు సీజ్ చేశారు.

వేదనలోనూ వెలిగిన వెలుగు.. శోకమే శక్తిగా మారిన క్షణం..

భర్త మృతిలో అమరత్వం చూసిన ఇల్లాలు..

హైదరాబాద్: విధి ఒక్కసారిగా విరుచుకుపడినా మానవత్వం ఓడిపోలేదు. హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన రైల్వే ఉద్యోగి శ్రీనివాస్ మర్రి విధి నిర్వహణలో ప్రమాదానికి గురై బ్రెయిన్ డెడ్ కావడంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. అయినా ఆ దుఃఖంలోనూ ఆయన సతీమణి రత్నకుమారి తీసుకున్న నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలిచింది. భర్త కిడ్నీలు, లివర్, గుండె, ఊపిరితిత్తులను దానం చేసి ఐదుగురికి కొత్త జీవితం ఇచ్చారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి నుంచి నిమ్స్‌కు గ్రీన్ ఛానల్ ద్వారా గుండెను కేవలం తొమ్మిది నిమిషాల్లో తరలించి మరో ప్రాణాన్ని కాపాడారు. భర్త మరణంలోనూ అమరత్వాన్ని చూసిన ఆ ఇల్లాలి త్యాగం మానవత్వానికి నిలువెత్తు సాక్ష్యం. విధి ఒక్కసారిగా విరుచుకుపడితే కుటుంబాలే కూలిపోతాయి. కానీ ఆ దుఃఖంలోనూ సమాజం కోసం ఆలోచించే మనసులు చాలా అరుదు. అలాంటి అరుదైన మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచింది ఉప్పల్‌కు చెందిన రైల్వే ఉద్యోగి శ్రీనివాస్ మర్రి కుటుంబం. హైదరాబాద్ ఉప్పల్, మల్లాపూర్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ మర్రి (38) రైల్వే శాఖలో ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తున్నారు. డిసెంబర్ 13న విధి నిర్వహణలో భాగంగా రైలు పైభాగంలో మెకానికల్ పనులు చేస్తుండగా.. అదుపు తప్పి సుమారు 20 అడుగుల ఎత్తు నుంచి కిందపడిపోయారు. తీవ్ర గాయాలతో కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను రైల్వే ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అనంతరం ప్రైవేట్ ఆసుపత్రికి మార్చారు.అయితే.. ఎన్నో ప్రయత్నాల తర్వాత కూడా వైద్యులు డిసెంబర్ 21 రాత్రి 11:18 గంటలకు శ్రీనివాస్ మర్రిని బ్రెయిన్ డెడ్గా ప్రకటించారు. ఆ క్షణం ఆ కుటుంబానికి మాటల్లో చెప్పలేని విషాదాన్ని మిగిల్చిం ది. అలాంటి పుట్టెడు దుఃఖంలోనూ శ్రీనివాస్ మర్రి సతీమణి రత్నకుమారి తీసుకున్న నిర్ణయం మానవత్వానికి కొత్త అర్థాన్ని చెప్పింది. ఆయన కిడ్నీలు, లివర్, గుండె, ఊపిరితిత్తులను దానం చేయడానికి ఆమె అంగీకరించారు. ఆ ఒక్క నిర్ణయంతో ఐదుగురి జీవితాల్లో కొత్త వెలుగులు నింపారు. ఈ అవయవదానం ద్వారా మరో ఐదుగురు రోగులకు పునర్జన్మ లభించింది. భర్త శరీరం మట్టిలో కలిసిపోయినా.. ఆయన అవయవాల ద్వారా ఆయన జీవితం కొనసాగుతుందనే భావన ఆ కుటుంబానికి కొంత ఊరటనిచ్చింది. ఈ సందర్భంగా జీవన్‌దాన్ తెలంగాణ కార్యక్రమం శ్రీనివాస్ మర్రి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ ఏడాది ఇప్పటివరకు 199 బ్రెయిన్ డెడ్ అవయవదానాలు జరగగా.. శ్రీనివాస్ మర్రి దానం 200వ అవయవదానంగా నమోదు కావడం విశేషం. ఇక గుండె మార్పిడి కోసం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి నుంచి పంజాగుట్ట నిమ్స్ వరకు హైదరాబాద్ సిటీ పోలీసులు ఏర్పాటు చేసిన 'గ్రీన్ ఛానల్' మరో ప్రాణాన్ని కాపాడింది. 8 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 9 నిమిషాల్లో గుండెను తరలించి వైద్యులు సకాలంలో శస్త్రచికిత్స చేయగలిగారు.ఈ మొత్తం ఘటనను హైదరాబాద్ సీపీ సజ్జనార్ తన ట్విట్టర్ ఖాతాలో పంచుకుంటూ.. 'విధి చిన్నచూపు చూసినా.. విచక్షణ కోల్పోని ఆ ఇల్లాలు, తన భర్త మరణంలోనూ అమరత్వాన్ని చూసింది. అవయవదానం చేద్దాం.. ఆపదలో ఉన్నవారికి పునర్జన్మనిద్దాం'' అని పిలుపునిచ్చారు. పుట్టెడు దుఃఖంలోనూ సమాజం కోసం ఆలోచించిన రత్నకుమారి త్యాగం నిజంగా ఆదర్శప్రాయం. మానవత్వం ఇంకా బతికే ఉందని మరోసారి నిరూపించిన ఈ కుటుంబానికి సమాజం మొత్తం తల వంచి సెల్యూట్ చేయాల్సిందే.

కూలీతో స్కూల్ టీచర్ అక్రమ సంబంధం.. అడ్డుగా ఉన్న భర్తను చంపి, సినీఫక్కీలో డ్రామా

హైదరాబాద్: పరాయి యువకుడి మోజులో పడి భర్తను హత్య చేసిన భార్య, ప్రియుడితో కలిసి సహజ మరణంగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు అసలు నిజాన్ని బయటపెట్టి, భార్యతో పాటు ప్రియుడిని, మరో యువకుడిని అరెస్టు చేశారు. ఈ ఘటన హైదరాబాద్ మేడిపల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది.పరాయి యువకుడి మోజులో పడిన ఓ మహిళ, తన వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని కట్టుకున్న భర్తను అత్యంత దారుణంగా అంతమొందించింది. ఆపై దానిని సహజ మరణంగా, గుండెపోటుగా చిత్రీకరించి పోలీసులను, బంధువులను నమ్మించే ప్రయత్నం చేసింది. అయితే.. పోలీసుల లోతైన దర్యాప్తులో అసలు నిజం నిప్పులా బయటపడింది. హైదరాబాద్ శివారు మేడిపల్లో పీఎస్ పరిధిలో జరిగిన ఈ ఘటనలో నిందితురాలితో పాటు ఆమె ప్రియుడిని, మరో యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కర్ణాటకకు చెందిన వి.జె. అశోక్ (45), పూర్ణిమ (36)లకు 2011లో వివాహం జరిగింది. వీరికి 12 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. అశోక్ యంనంపేటలోని ఒక ఇంజినీరింగ్ కళాశాలలో లాజిస్టిక్స్ మేనేజర్‌గా పనిచేస్తుండగా.. పూర్ణిమ బోడుప్పల్‌లోని వారి నివాసంలోనే ప్లే స్కూల్ నిర్వహిస్తోంది. గతంలో వారు నివసించిన ప్రాంతంలో ప్రకాశం జిల్లాకు చెందిన నిర్మాణ కూలీ పాలేటి మహేశ్ అనే 22 ఏళ్ల యువకుడితో పూర్ణిమకు పరిచయం ఏర్పడి, అది వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయం తెలిసిన అశోక్ భార్యను మందలించి కాపురం ఈస్ట్ బృందావన్ కాలనీకి మార్చాడు. అయినప్పటికీ ఆమె ప్రవర్తనలో మార్పు రాలేదు. దీంతో దంపతుల మధ్య గొడవలు ముదిరాయి.భర్త అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్న పూర్ణిమ.. తన ప్రియుడు మహేశ్ సాయం కోరింది. మహేశ్ తన స్నేహితుడైన భుక్యా సాయికుమార్‌ను మర్డర్ ప్లాన్‌లో భాగం చేశాడు. ఈ నెల 11న సాయంత్రం అశోక్ ఆఫీసు నుంచి రాగానే.. మహేశ్, సాయికుమార్ ఒక్కసారిగా ఆయనపై దాడి చేసి కిందపడేశారు. పూర్ణిమ, సాయికుమార్ అశోక్‌ను గట్టిగా పట్టుకోగా.. మహేశ్ మూడు చున్నీలను కలిపి అశోక్ మెడకు బిగించి ఊపిరాడకుండా చేసి ప్రాణాలు తీశాడు. అశోక్ మరణించినట్లు నిర్ధారించుకున్నాక నిందితులిద్దరూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.హత్యను సహజ మరణంగా నమ్మించేందుకు పూర్ణిమ సినీఫక్కీలో డ్రామాకు తెరలేపింది. భర్త ఆఫీసు నుంచి వచ్చి అలసటగా ఉందని పడక గదిలోకి వెళ్లాడని.. తాను స్కూల్ ముగించుకుని వచ్చేసరికి ఆయన బాత్‌రూంలో స్పృహ తప్పి పడి ఉన్నాడని అందరినీ నమ్మించింది. ఆసుపత్రికి తీసుకెళ్లగా.. వైద్యులు ఆయన చనిపోయినట్లు ప్రకటించారని, తన భర్తకు గుండెపోటు వచ్చిందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతుడి బంధువులకు కూడా ఇదే విషయాన్ని చెప్పి నమ్మించే ప్రయత్నం చేసింది.మృతుడి శరీరంపై కొన్ని గాయాలు ఉండటంతో పోలీసులకు అనుమానం వచ్చి 'అనుమానాస్పద మృతి'గా కేసు నమోదు చేశారు. లోతుగా విచారణ చేపట్టిన మేడిపల్లి పోలీసులు వారి ఇంటి పరిసరాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. అశోక్ మరణించిన సమయంలో మహేశ్, సాయికుమార్ ఆ ఇంట్లోకి వెళ్లడం, మళ్లీ బయటకు రావడం కెమెరాల్లో స్పష్టంగా రికార్డయ్యింది. దీని ఆధారంగా నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా.. వారు నేరాన్ని అంగీకరించారు. నిందితులు ముగ్గురిని సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

ఐటీ ఉద్యోగులకు గుడ్ న్యూస్.. 'గర్‌లక్ష్మీ ఇన్ఫోబాన్' పేరుతో, హయత్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్ నుంచి నేరుగా..!

హైదరాబాద్: హైదరాబాద్ ఐటీ ఉద్యోగుల ప్రయాణ కష్టాలు తీర్చేందుకు టీఎస్ఆర్టీసీ 'గర్‌లక్ష్మీ ఇన్ఫోబాన్' పేరుతో కొత్త బస్సు సర్వీసులను ప్రారంభించింది. హయత్‌నగర్, ఎల్‌బీ నగర్ నుంచి గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు నేరుగా చేర్చే ఈ సేవలు ఉదయం 6 నుంచి రాత్రి 11:50 వరకు అందుబాటులో ఉంటాయి. రద్దీ తగ్గించి, ఉద్యోగులకు సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే లక్ష్యంగా బస్సులను ప్రారంభించారు. హైదరాబాద్ నగరంలోని ఐటీ కారిడార్‌లో పనిచేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల ప్రయాణ కష్టాలను తీర్చేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. హయత్‌నగర్, ఎల్‌బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాల నుంచి గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వైపు వెళ్లే ఉద్యోగుల కోసం 'గర్‌లక్ష్మీ ఇన్ఫోబాన్' పేరుతో రెండు కొత్త మార్గాల్లో బస్సు సర్వీసులను సోమవారం ప్రారంభించింది. మెట్రో రైళ్లు, క్యాబ్‌లు మారుతూ కార్యాలయాలకు వెళ్లే ప్రయాసను తప్పించి, నేరుగా గమ్యం చేర్చేలా ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఉద్యోగుల సౌకర్యార్థం ఆర్టీసీ 156/316, 300/316 అనే రెండు ప్రత్యేక రూట్లను రూపొందించింది. ఈ బస్సులు ఉదయం 6 గంటల నుంచే ప్రారంభమై.. రాత్రి 11:50 గంటల వరకు నిరంతరం అందుబాటులో ఉంటాయి. 156/316 రూట్: ఇది ఎల్‌బీ నగర్ నుంచి ప్రారంభమై కోఠి, మెహిదీపట్నం, లంగర్‌హౌజ్, నార్సింగి, కోకాపేట మీదుగా గర్ , కాంటినెంటల్ సర్కిల్, ఐసీఐసీఐ సర్కిల్, ఐఐఐటీ మీదుగా గచ్చిబౌలి చేరుకుంటుంది300/316 రూట్: ఈ బస్సు హయత్‌నగర్ నుంచి మొదలై ఎల్‌బీ నగర్, సాగర్ క్రాస్‌రోడ్స్, ఆరాంఘర్ మీదుగా హైదర్‌గూడ, నార్సింగి, కోకాపేట సర్కిల్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, వేవ్‌రాక్, విప్రో సర్కిల్, ఇన్ఫోసిస్ మీదుగా గచ్చిబౌలి చేరుకుంటుంది. ఈ మార్గం ద్వారా సుమారు 40 ప్రాంతాల వారికి నేరుగా కనెక్టివిటీ లభించనుంది. గచ్చిబౌలి, మాదాపూర్ వంటి ఐటీ కారిడార్లలో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా ఉంటోంది. ప్రస్తుతం ఇక్కడ వాహనాల సగటు వేగం కేవలం 12 నుంచి 15 కిలోమీటర్లు మాత్రమే. ముఖ్యంగా ఉదయం 8-11, సాయంత్రం 5-8 గంటల సమయంలో వాహనాలు దాదాపు 1.8 కిలోమీటర్ల మేర బారులు తీరుతున్నాయి. ఈ రద్దీని తగ్గించడానికి, ఉద్యోగులకు వేగవంతమైన ప్రయాణాన్ని అందించడానికి ఆర్టీసీ ఇప్పటికే ఐటీ కారిడార్‌లో 500 బస్సులను నడుపుతోంది. పర్యావరణ హితం కోసం వీటిలో 200 ఎలక్ట్రిక్ బస్సులు ఉండగా.. త్వరలోనే మరో 275 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టేందుకు సంస్థ సిద్ధమవుతోంది.వ్యక్తిగత వాహనాలు లేదా క్యాబ్‌లపై ఆధారపడటం వల్ల అయ్యే ఖర్చు, మానసిక ఒత్తిడిని ఈ బస్సు సర్వీసులు తగ్గిస్తాయి. గమ్యస్థానాలకు నేరుగా చేరుకునే వీలుండటంతో సమయం ఆదా అవుతుంది. ఉద్యోగుల పనివేళలకు అనుగుణంగా షెడ్యూళ్లను రూపొందించినట్లు హైదరాబాద్ రీజనల్ మేనేజర్ సుధా పరిమళ తెలిపారు. ఐటీ ఉద్యోగులు తమ వాహనాలను ఇళ్ల వద్దే వదిలేసి, సౌకర్యవంతమైన ఈ ఆర్టీసీ బస్సు సర్వీసులను వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

Yunus Is Powerless, Allows Extremists To Dictate Foreign Policy: Sheikh Hasina Targets Interim Govt

In a series of blistering remarks from exile, former Bangladesh Prime Minister Sheikh Hasina has characterized the current state of her nation as one of "absolute lawlessness," claiming that the interim government led by Muhammad Yunus is either "powerless" or intentionally complicit in the rising tide of religious extremism.Speaking to ANI, Hasina alleged that the "radicalization" of Bangladesh's institutions is now systemic. She accused Chief Advisor Muhammad Yunus-who assumed power following the "July Uprising" that toppled her regime-of releasing convicted terrorists and placing extremist figures into cabinet-level positions."Violence has become the norm while the interim government either denies it or is powerless to stop it," Hasina stated. She specifically pointed to the recent targeted killings of both activists and minorities as evidence that the secular fabric she spent fifteen years building is being dismantled. "India sees the chaos, the persecution of minorities, and the erosion of everything we built together," she added, warning that Bangladesh's international credibility has effectively collapsed under the current administration.The former Prime Minister's comments come at a moment of extreme tension following the death of Sharif Osman Hadi, the radical figure and convenor of the Inqilab Moncho. He was shot at close range while traveling in a rickshaw in Dhaka on December 12.After being airlifted to Singapore, he succumbed to his injuries on December 18. His death ignited a fresh wave of unrest, with protesters targeting media houses-including The Daily Star and Prothom Alo-accusing them of biased reporting.The instability has taken a gruesome communal turn. On the same day as Hadi's death, Dipu Chandra Das, a 27-year-old Hindu youth, was lynched by a mob in Mymensingh over unverified allegations of blasphemy. Das was reportedly beaten, tied to a tree, and his body was set on fire.The incident has caused a significant diplomatic rift with New Delhi. Hasina defended India's decision to suspend visa operations at the Indian Visa Application Centre (IVAC) in Chittagong, calling India's security concerns "justified." She alleged that the Yunus regime has "manufactured hostility" toward India to distract from internal failures.The interim government, meanwhile, is facing a domestic ultimatum. The Inqilab Moncho has given the Home Ministry a 24-hour deadline to show "visible progress" in arresting Hadi's killers, threatening renewed mass protests if their demands are not met.The situation is further complicated by the legal status of Hasina herself. In November 2025, a special tribunal in Dhaka sentenced her to death in absentia for "crimes against humanity" related to the 2024 crackdown on students. The interim government has formally requested her extradition from India, a move that Hasina continues to dismiss as "politically motivated" by an "unelected regime."As the country prepares for a general election set for February 12, 2026, the "uneasy calm" described by observers remains fragile, with the nation caught between the rhetoric of a deposed leader and the mounting challenges of a transitional government struggling to maintain basic order.

Foxconn's Bengaluru iPhone Plant Hires 30,000 Workers in Just Nine Months

Foxconn's iPhone assembly plant near Bengaluru is rapidly emerging as one of India's largest electronics manufacturing hubs. Within just nine months of operations, the Devanahalli facility has hired close to 30,000 employees, with a strong focus on young women entering formal factory roles for the first time.The plant, which began trial production around April-May 2025, quickly transitioned from pilot runs to full assembly. Around 80 per cent of workers are women, mostly aged 19-24. Many are experiencing structured monthly salaries, formal employment, and on-site accommodation for the first time. A significant share of employees has migrated from neighbouring states, drawn by stable wages, training programs, and secure employment.The Devanahalli complex is designed as a self-contained mini township, featuring residential blocks, healthcare, schools, and recreational spaces. Free accommodation and subsidised meals are provided, helping reduce absenteeism and increase retention. The average monthly salary of Rs 18,000 positions these roles among India's better-paying blue-collar manufacturing jobs for women.The facility follows Apple's production calendar, initially assembling the iPhone 16 and now focusing on the iPhone 17 Pro Max for both domestic and international markets. Reports suggest that over 80 per cent of output is exported. Foxconn plans to scale the workforce to 50,000 once all lines are operational, with several dormitories already functional and more under construction.Foxconn has invested nearly Rs 20,000 crore in the Devanahalli plant, which spans 250,000 square feet and currently runs four assembly lines, with plans to expand to 12 lines. Once fully scaled, it is expected to surpass the older Tamil Nadu facility, which employs around 41,000 workers.The project is a key success under India's Production Linked Incentive (PLI) scheme, which aims to attract global electronics manufacturers and boost

local value addition. The plant is supported by a network of 45 local suppliers and includes training programs, with recruits undergoing around six weeks of practical training before joining production lines.Foxconn's Bengaluru facility highlights the transformative impact of large electronics investments on India's labour market. By creating stable, formal jobs for young migrant women and contributing to Apple's global supply chain, the Devanahalli plant is reinforcing India's position as a major hub for electronics manufacturing.

Technical Snag Forces Air India Flight to Abort Mumbai Journey, Lands Safely in Delhi

An Air India Delhi-Mumbai flight returned to Indira Gandhi International Airport shortly after takeoff on 22 December after the crew noticed low engine oil pressure in the right engine, according to officials. The aircraft, operating as AI887, landed safely back in Delhi, where all passengers and crew were taken off the plane without any reported injuries.Air India said the affected aircraft is undergoing technical checks after the diversion. The airline apologised to passengers for the disruption and said alternative travel options were being arranged so that everyone reached Mumbai. The Tata-owned carrier also stressed that the "safety and wellbeing" of the passengers and the crew remains Air India's top priority.Explaining the sequence of events, Air India said: "The crew operating flight AI887 from Delhi to Mumbai on 22 December decided to return to Delhi shortly after take-off due to a technical issue as per standard operating procedure. The aircraft landed safely at Delhi and the passengers and crew have disembarked," the statement read. "The aircraft is undergoing the necessary checks. Our ground team at Delhi is providing immediate assistance to the passengers and alternative arrangements have been made to fly them to their destination shortly."The Directorate General of Civil Aviation is also examining the Delhi-Mumbai flight case. The DGCA said the matter will be probed by the airline's permanent investigation board. Findings from this internal board are expected to support the broader regulatory assessment of the technical problem reported on the Boeing B777-300ER.The Civil Aviation Ministry said it has taken note of the Delhi-

Mumbai incident and has asked Air India and the DGCA for a detailed report after a full investigation. The ministry also directed the airline to offer complete support to affected passengers and to place them on later services where possible, ensuring minimal disruption to travel plans.Further technical details of the Air India Delhi-Mumbai flight diversion were shared by authorities. "Today, Air India B777-300ER aircraft VT-ALS operating flight AIC 887 (Delhi-Mumbai) was involved in an air turnback as during flap retraction after take-off, the flight crew observed low engine oil pressure on Engine No. 2 (Right-Hand engine). Shortly thereafter, the engine oil pressure dropped to zero. Following the procedure, the crew shut down the No. 2 engine and the aircraft landed safely at Delhi. Inspection/rectification is in progress," it added.Recent events show that the Delhi-Mumbai flight issue is not the only technical case involving the broader Air India group. Last week, an Air India Express service between Vijayawada and Visakhapatnam was cancelled on the ground at Gannavaram Airport after a technical snag was detected during taxiing. The flight had been scheduled to operate from Vijayawada to Visakhapatnam. Flight Route Date Issue Reported Outcome AI887 / AIC 887 Delhi-Mumbai 22 December Low engine oil pressure on Engine No. 2 Returned to Delhi, safe landing Vijayawada-Visakhapa tnam flight Vijayawada-Visakhapa tnam Last week Engine-related technical issue during taxi Flight cancelled at ramp Vijayawada airport director Lakshmikanth Reddy told PTI that the Air India Express aircraft reported an engine problem while taxiing, which led to the return to the bay and later cancellation. Former Vice President M Venkaiah Naidu, Andhra Pradesh Agriculture Minister K Atchennaidu and senior YSRCP leader B Satyanarayana were among the booked passengers on that sector. You May Also Like BJP Receives Overwhelming Share Of ?3,811 Crore Electoral Trust Funding Air India Express said that, similar to the Delhi-Mumbai flight case, the decision was taken with safety as the top concern. "In the interest of safety, our Vijayawada-Visakhapatnam flight returned to the ramp after the pilot identified a technical issue prior to departure. The flight was subsequently cancelled," it said in a statement. The airline added that passengers received alternative arrangements and were also offered an apology for the inconvenience. Both the Air India Delhi-Mumbai flight diversion and the Vijayawada-Visakhapatnam cancellation highlight how crews are following safety procedures when faults appear. Regulators and the ministry are now awaiting detailed investigation reports, while affected passengers have been shifted to other flights or given alternate plans to complete their journeys.

UP Supplementary Budget: 24,496.98 Crore Sought, Focus on Growth and Welfare

The Uttar Pradesh government sought assembly approval for a ?24,496.98 crore supplementary budget during the winter session, stressing growth and welfare. The extra outlay, equal to 3.03% of the original budget of ?8,08,736.06 crore, targeted industrial development, power, health, urban projects and social schemes across the state.Finance minister Suresh Khanna told legislators that after adjusting for central assistance, the net pressure on the consolidated fund would be ?22,299.74 crore. The Centre’s share for centrally sponsored schemes stood at ?2,197.24 crore. Khanna said the government planned to meet the additional load through revenue gains and tighter control on wasteful spending.Explaining the spending pattern, Khanna said, "The supplementary budget includes provisions of ?18,369.30 crore for revenue expenditure and ?6,127.68 crore for capital expenditure. The focus is on meeting revenue needs while simultaneously reinforcing infrastructure through enhanced capital investment," he added. Revenue heads covered ongoing services, while capital plans backed long-term projects.Signalling the main thrust areas, Khanna detailed fresh allocations for key sectors tied to growth and services. "Allocations include ?4,874 crore for industrial development, ?4,521 crore for the power sector, ?3,500 crore for health and family welfare, ?1,758.56 crore for urban development, and ?639.96 crore for technical education." These amounts aimed to support investment and service delivery.Khanna added that welfare and future-focused schemes also received funds. "The budget also gives due attention to social and future-oriented sectors, with ?535 crore earmarked for women and child development, ?500 crore for UPNEDA to promote solar and renewable energy, ?423.80 crore for medical education, and ?400 crore for the sugarcane and sugar mill sector," he said.Khanna stated that the additional spending sought to keep development work on track. "It has been introduced to sustain the momentum of development, provide additional resources to essential sectors, and fast-track schemes in response to emerging needs," he said. The minister said such adjustments were routine when approved funds fell short during a year.Presenting the wider picture, Khanna told the House that supplementary grants were taken up when existing allocations proved inadequate or when schemes changed. These proposals allowed the legislature to approve new needs. With this exercise, Khanna said, "With the inclusion of the supplementary provisions, the total budget outlay for the financial year has now increased to ?8,33,233.04 crore," finance minister Suresh Khanna said in the assembly.Khanna underlined that the Yogi Adityanath government continued to follow the FRBM Act. The law sets targets for fiscal and revenue deficits, debt levels and borrowing. It also mandates transparency in state finances. Khanna said adherence to these rules helped maintain discipline while still funding priority schemes.Citing Union government estimates, Khanna said Uttar Pradesh’s Gross State Domestic Product was projected at ?31.14 lakh crore, higher than earlier figures. "This is significant as we are a revenue surplus state," he said. The surplus status, according to Khanna, created space for capital investment while keeping deficits under control.The minister also compared recent budget trends. In 2024-25, Uttar Pradesh presented two supplementary budgets, of ?12,209.93 crore in July and ?17,865.72 crore in December 2024, taking that year’s total budget to ?7,66,512.65 crore. The original 2025-26 budget of ?8,08,736 crore was 9.8% higher than the 2024-25 original outlay of ?7,36,437 crore, excluding those two additions.

Stalin Sets February Deadline for Poonamallee–Vadapalani Metro Stretch

Tamil Nadu Chief Minister MK Stalin on Monday pressed officials to fast-track the Poonamallee-Vadapalani corridor of the Chennai Metro's Phase II, setting a deadline of February for its completion.The directive came during a high-level review of flagship development initiatives, where the Chief Minister assessed progress on 27 major schemes classified under the government's "iconic projects" category, The New Indian Express reported.According to an official release, the number of schemes designated as iconic has expanded significantly-from 155 earlier to 288 projects spread across 24 departments. Together, these initiatives represent an investment of nearly ?3.17 lakh crore, underscoring the scale of the state's infrastructure and welfare ambitions. Of these, 85 projects have already been completed and opened for public use, while the rest are advancing through different stages of implementation.At the meeting, Stalin examined the status of 27 schemes worth ?87,941 crore and instructed department secretaries to ensure their completion by January 2026. The review covered a wide range of sectors, from transport and housing to water supply and urban development, reflecting the government's focus on integrated growth.Among the projects discussed

were integrated drinking water supply schemes in districts including Sivaganga, Madurai, Nagapattinam, Tiruvarur, Ramanathapuram, Dindigul, Virudhunagar and Thoothukudi. These initiatives, overseen by the Municipal Administration and Water Supply Department, aim to strengthen potable water availability in both urban and semi-urban regions.The Chief Minister also reviewed development works at Vandiyur Lake in Madurai, a project intended to enhance ecological balance and improve civic amenities around the waterb ody.Urban mobility featured prominently in the discussions. Stalin assessed progress on the construction of new bus stands at Kuthambakkam and Chengalpattu, both designed to ease congestion and improve passenger facilities. He also examined the ongoing work on a pedestrian skywalk near the Kilambakkam bus terminus, which will allow safe crossing over the busy highway and streamline commuter movement.The Metro Rail project, however, remained the centrepiece of the review. The Poonamallee-Vadapalani stretch is seen as a crucial link in Chennai's expanding rapid transit network, promising to reduce travel time and ease traffic pressure in the western parts of the city. Stalin's February deadline reflects the urgency to deliver visible progress on one of the state's most high-profile infrastructure undertakings.The meeting was attended by Deputy Chief Minister Udhayanidhi Stalin, Chief Secretary N. Muruganandam, and senior officials from six departments. Their presence highlighted the government's intent to maintain close oversight and coordination across ministries to ensure timely delivery of projects.By setting firm timelines and expanding the scope of "iconic projects," the Tamil Nadu government is signalling its commitment to accelerate infrastructure growth while addressing essential civic needs. The push for completion of the Metro stretch and other schemes is expected to bring tangible benefits to citizens in the coming months.

VHP Workers Protest Near Bangladesh High Commission Over Hindu Youth's Death

The killing of a Hindu youth in Bangladesh has triggered protests in India and intensified diplomatic unease between New Delhi and Dhaka, with religious groups and minority organisations demanding justice and greater protection for vulnerable communities.On Tuesday, the Vishva Hindu Parishad (VHP) staged a protest outside the Bangladesh High Commission in New Delhi, condemning the killing of 27-year-old Dipu Chandra Das in Mymensingh district.The VHP workers have assembled near the mission, raising slogans and urging the Bangladeshi authorities to ensure strict punishment for those responsible. Protesters also voiced concern over the safety of Indian citizens currently in Bangladesh, particularly Indian medical students studying there.The demonstration came amid growing strain in bilateral ties. Bangladesh's Foreign Ministry summoned officials from the Indian High Commission earlier in the day, marking the second such summons within a week. Relations have been tense following anti-India protests in Bangladesh after the death of student leader Sharif Usman Hadi, followed by the mob killing of Dipu Das, which has sparked outrage across communities.This was not the first protest in Delhi over the incident. On Saturday night, a small group had gathered outside the Bangladesh High Commission to denounce the killing. India's Ministry of External Affairs spokesperson Randhir Jaiswal said the protest was peaceful and involved around 20 to 25 people, adding that it did not pose any threat to the security of the diplomatic mission.Meanwhile, protests have also been reported in Bangladesh. On December 22, Hindu organisations and minority rights groups held a demonstration outside the National Press Club in Dhaka, demanding justice for Dipu. The protesters claimed he was innocent and had been falsely accused of blasphemy. According to them, he was brutally attacked by extremists, tied to a tree and set on fire while still alive. They alleged that the situation for minorities in Bangladesh has been worsening, claiming that over 50 non-Muslims have been killed since January this year and that several people have been booked under what they describe as false blasphemy charges.Details emerging from Bangladeshi media suggest the incident may have been triggered by a workplace dispute. The Dhaka Tribune reported that Dipu, a floor manager at Pioneer Knitwears (BD) Ltd, had recently appeared for a promotion exam to become a supervisor. Senior manager Saqib Mahmood said unrest broke out inside the factory around 5 pm when some workers accused Dipu of hurting religious sentiments.Dipu's brother, Apu Chandra Das, alleged that his sibling had ongoing conflicts with colleagues over work targets, conditions and employee benefits. He said the situation escalated on December 18, 2025, when the factory floor in-charge allegedly forced Dipu to resign and handed him over to a mob outside the premises. Apu said the family was initially told Dipu was being taken to a police station, but soon after, they learned he had been killed. When he reached the spot, he found Dipu's body badly burnt.



పాక్ చేతిలో ఘోర పరాజయం.. బీసీసీఐ ఆగ్రహం!

అండర్ 19 ఆసియా కప్ 2025 ఫైనల్లో దాయాదీ పాకిస్థాన్ చేతిలో భారత జట్టుకు ఎదురైన ఘోర పరాజయంపై బీసీసీఐ ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. జట్టు ప్రదర్శనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన బోర్డు సభ్యులు.. హెడ్ కోచ్‌తో పాటు కెప్టెన్ వివరణ కోరాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఈ పరాజయం నేపథ్యంలో సోమవారం వర్చువల్‌గా సమావేశమైన బోర్డు సభ్యులు.. అండర్ 19 ప్రపంచకప్ నేపథ్యంలో జట్టులో దిద్దుబాటు చర్యలు చేపట్టాలనే నిర్ణయానికి వచ్చినట్లు జాతీయ మీడియా పేర్కొంది.'అండర్ 19 ఆసియా కప్ ఫైనల్లో భారత ఓటమిపై బోర్డు సభ్యులు ఆగ్రహంగా ఉన్నారు. 347 పరుగుల లక్ష్య చేధనలో భారత్ 156 పరుగులకే ఆలౌటవ్వడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ పేలవ ప్రదర్శనపై టీమ్‌మేనేజ్‌మెంట్ నుంచి బోర్డు వివరణ కోరనుంది. హెడ్ కోచ్ హృషికేశ్ కనిత్కర్, కెప్టెన్ ఆయుష్ మాత్రేలతో బోర్డు సభ్యులు చర్చించనున్నారు.అండర్ 19 ప్రపంచకప్ ముందు ఈ ఘోర పరాజయం ఎదురవ్వడాన్ని బీసీసీఐ సీరియస్‌గా తీసుకుంది. మెగా టోర్నీకి ముందు జట్టులోని లోపాలను సరిదిద్ది, ప్రపంచకప్‌లో అత్యుత్తమ జట్టును బరిలోకి దించాలని బీసీసీఐ యోచిస్తుంది.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపాడు.ఆదివారం జరిగిన అండర్ 19 ఆసియాకప్ 2025 ఫైనల్లో పాకిస్థాన్ అండర్ 19 టీమ్ 191 పరుగుల భారీ తేడాతో భారత్‌ను చిత్తు చేసిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ అండర్ 19 టీమ్ నిర్ణీ 50 ఓవర్లలో 8 వికెట్లకు 347 పరుగుల భారీ స్కోర్ చేసింది. సమీర్ మిన్హాస్(113 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్స్‌లతో 172) భారీ శతకంతో రాణించాడు.

సెలెక్టర్ల తీరుతో టీమిండియాకు నష్టం.. మహమ్మద్ కైఫ్ ఫైర్!



భారత సెలెక్టర్లపై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. వారి అనాలోచిత నిర్ణయాల కారణంగా టీమిండియాకు తీవ్ర నష్టం జరిగిందని మండిపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 బరిలోకి దిగే భారత జట్టును బీసీసీఐ గత శనివారం ప్రకటించిన సంగతి తెలిసిందే.సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ ఆడిన జట్టులో సెలెక్టర్లు మూడు మార్పులు చేశారు. టీ20 ఫార్మాట్‌లో వరుసగా విఫలమైన శుభ్‌మన్ గిల్‌పై వేటు పడింది. వికెట్ కీపర్ జితేష్ శర్మను తప్పించిన సెలెక్టర్లు ..సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అద్భుత ప్రదర్శన కనబర్చిన ఇషాన్ కిషన్‌తో పాటు రింకూ సింగ్‌ను తిరిగి జట్టులోకి తీసుకున్నారు.అక్షర్ పటేల్‌కు వైస్ కెప్టెన్సీ దక్కింది. మిగతా టీ20 ప్లేయర్లు తమ స్థానాలను నిలబెట్టుకున్నారు.ఆసియా కప్ టోర్నీతో శుభ్‌మన్ గిల్ భారత టీ20 జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. అతని కోసం బాగా ఆడుతున్న సంజూ-అభిషేక్ శర్మ ఓపెనింగ్ జోడీని డిస్టర్బ్ చేశారు. కానీ గిల్ దారుణంగా విఫలమయ్యాడు. దాంతో అతన్ని తప్పించి మళ్లీ సంజూ శాంసన్‌నే ఓపెనర్‌గా ఆడించారు.భారత జట్టులో తరుచూ మార్పులు చేయడాన్ని కైఫ్ తప్పుబట్టాడు. ఇది టీమ్ టీ20 ప్రపంచకప్ సన్నాహకాలను దెబ్బతీసిందన్నాడు. టీ20 ఫార్మాట్‌లో శుభ్‌మన్ గిల్ కంటే మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాళ్లు ఉన్నారని సెలెక్టర్లకు తెలిసి కూడా అతనికి అవకాశం ఇచ్చారని మండిపడ్డాడు. శుభ్‌మన్ గిల్‌కు అవకాశం ఇవ్వడం వల్ల యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్, జితేశ్ శర్మకు తగిన అవకాశాలు ఇవ్వలేకపోయారని అసహనం వ్యక్తం చేశాడు.'టీ20 ఫార్మాట్‌లో శుభ్‌మన్ గిల్ కంటే మెరుగైన ఆటగాళ్లు జట్టులో ఉన్నారని సెలెక్టర్లకు తెలుసు. ఈ ఒక్క ఫార్మాట్‌లోనే శుభ్‌మన్ గిల్ కంటే మెరుగైన ఆటగాళ్లు ఉన్నారు. కానీ సెలెక్టర్లు ఇది తెలిసి కూడా తప్పు చేశారు. వారి తప్పిదం వల్ల భారత క్రికెట్ వెనక్కి వెళ్లిపోయింది. వారి అనాలోచిత నిర్ణయాల కారణంగా గత రెండు, మూడు నెలలుగా జైస్వాల్, శాంసన్, జితేష్ శర్మలకు తగిన అవకాశాలు ఇవ్వలేకపోయారు. వారికి అవకాశం ఇచ్చి ఉండాల్సింది. అంతే కాకుండా అక్షర్ పటేల్‌ను వైస్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించి గిల్ అప్పగించారు. తిరిగి మళ్లీ అతనికే వైస్ కెప్టెన్సీ ఇచ్చారు. ఈ నిర్ణయం కారణంగా అక్షర్ పటేల్ కెప్టెన్సీ స్కిల్స్ మెరుగుపర్చుకునే కీలక సమయాన్ని వృథా చేశారు.'అని మహమ్మద్ కైఫ్ మండిపడ్డారు.

రణవీర్ 'ధురంధర్'.. నెవ్వర్ బిఫోర్ రికార్డు పక్కానా?

కొన్ని రోజులుగా ఎక్కడ చూసినా ధురంధర్ పేరే వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ లీడ్ రోల్ లో యాక్షన్ డ్రామాగా రూపొందిన ఆ సినిమా.. డిసెంబర్ 5వ తేదీన వరల్డ్ వైడ్ గా రిలీజైంది. బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచి బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. రిలీజై 17 రోజులైనా ఓ రేంజ్ లో సందడి చేస్తోంది. సినిమా రిలీజ్ అయ్యి మూడు వారాలు పూర్తవ్వనుండగా.. ఇప్పటి వరకు ధురంధర్ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.800 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. రూ.870 కోట్ల కలెక్షన్స్ రాబట్టగా.. రూ.900 కోట్ల మైలురాయి వైపు పరుగులు పెడుతోంది. అయితే ఇప్పటి వరకు బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డులను బద్దలు కొట్టింది ధురంధర్. 2025లో ఇప్పటికే భారీ వసూళ్లు సాధించిన ఛావా, కాంతార చాప్టర్ 1 సినిమాలను అధిగమించిన ధురంధర్.. ఈ ఏడాదిలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా అవతరించింది. 2025 బాక్సాఫీస్ వద్ద టాప్ ప్లేస్ లో కొనసాగుతోంది. అదే స్థానాన్ని అలాగే పదిలం చేసుకుంటుందనే చెప్పాలి.అయితే అవతార్-3 థియేటర్స్ లో ఉన్నా, ధురంధర్ దూకుడు మాత్రం తగ్గడం లేదు. దీంతో మరికొద్ది రోజుల్లో రూ.1000 కోట్ల ఫీట్ ను అందుకునేలా కనిపిస్తుంది. రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన చిత్రాలు ఇప్పటి వరకు మొత్తం 8 ఉండగా.. ఆ క్లబ్ లో చేరిన 9వ చిత్రంగా నిలవనుంది ధురంధర్ మూవీ.అంతే కాదు.. టాలీవుడ్ రికార్డును బాలీవుడ్ తో సమం చేయనుంది. ఎందుకంటే రూ.1000 కోట్ల క్లబ్ లో తెలుగు నుంచి నాలుగు (బాహుబలి-2, పుష్ప-2, ఆర్ఆర్ఆర్, కల్కి 2898 ఏడీ), హిందీ నుంచి మూడు (దంగల్, జవాన్, పఠాన్) ఉన్నాయి. ఇప్పుడు ధురంధర్ చేరితే.. బాలీవుడ్ నుంచి కూడా 4 సినిమాలు ఉంటాయి.ఇదంతా ఒకెత్తు అయితే.. ధురంధర్ 1000 కోట్ల ఫీట్ అందుకుంటే మరో క్రేజీ రికార్డు కూడా క్రియేట్ అవుతుంది. నిజానికి.. ధురంధర్ కు రిలీజ్ కు ముందు సెన్సార్ బోర్డు ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. దాంతోనే సినిమా రిలీజై.. ఆడియన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ అందుకుని.. రూ.1000 కోట్ల క్లబ్ వైపు పరుగులు పెడుతోంది.ఆ క్లబ్ లో చేరితే.. ఏ సర్టిఫికెట్ తో ప్రతిష్టాత్మక 1000 కోట్ల క్లబ్ లో చేరిన మొదటి చిత్రంగా ధురంధర్ నిలవనుంది. ఇది మామూలు విషయం కాదనే చెప్పాలి. ఇప్పటి వరకు 'ఏ' సర్టిఫికెట్ అందుకున్న ఏ సినిమా కూడా ఆ ఫీట్ అందుకోలేదు. ఇప్పుడు ధురంధర్ కు ఆ ఘనత త్వరలో దక్కేలా కనిపిస్తోంది!

కెరీర్ చరమాంకంలో ఇన్స్టార్ట్ బ్యూటీ!

నభా నటేష్ టాలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. నన్ను దోచుకుందువటే చిత్రంతో తెలుగు పరిశ్రమకి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు ఇస్మార్ట్ శంకర్ సినిమాతో వెలుగులోకి వచ్చింది. పూరి మేకింగ్ లో అమ్మడు ప్రత్యకంగా హైలైట్ అయింది. నటిగా నభాకు ఓ ఐడెంటిటీ దక్కింది. కానీ ఏం లాభం ఆ సక్సస్ ని మాత్రం కొనసాగించ లేకపోయింది. ఆ తర్వాత నటించిన డిస్కోరాజా, సోలో బ్రతుకే సో బెటర్,అల్లుడు అదుర్స్,మ్యాస్ట్రో లాంటి చిత్రాలు డిజాస్టర్లు అయ్యాయి. దీంతో నభా టాలీవుడ్ లో ఏకంగా మూడేళ్ల పాటు కనిపించడం మానేసింది.మళ్లీ 2024 లో డార్లింగ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా కూడా ఫ్లాప్ అయింది. ఇలా ఇన్నిఫ్లాప్ లు చూసిన బ్యూటీకి తెలుగులో మరో అవకాశం అంటే జరిగే పని కాదని అంతా డిసైడ్ అయ్యారు. కానీ అప్పుడే ఓ పాన్ ఇండియా సినిమాలో ఛాన్స్ అందుకుని సర్ ప్రైజ్ చేసింది. నిఖిల్ హీరోగా %-%స్వయంభూ%-% చిత్రం తెర కెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఓ హీరోయిన్ గా నభా నటేష్ ని దర్శకుడు భరత్ కృష్ణమాచారి ఛాన్స్ ఇచ్చాడు. ఇందులో అమ్మడు ఓ శక్తివంతమైన పాత్రలో నే కనిపించనుంది. హీరోకు ధీటుగా ఆ రోల్ ఉంటుందని ప్రచారం జరుగుతోంది.గుర్రపు స్వారీలు..యుద్ధ సన్నివేశాల్లో నభా నటేష్ కనిపించనుంది. ఆ సన్నివేశాల కోసం ప్రత్యేకంగా ట్రైనింగ్ కూడా తీసుకుంది. కెరీర్ చరమాంకంలో నభా నటేష్ కి వచ్చిన ఓ గొప్ప అవకాశంగానే ఈ చిత్రాన్ని చెప్పాలి. ఇలాంటి సినిమాల్లో భాగమవ్వాలని ఎంతో మంది నటీమణులు ఆశపడుతుంటారు. డ్రీమ్ రొల్స్ అన్నవి ఇలాంటి కథలకే ఆస్కారం ఉంటుంది. కాబట్టి యువరాణి పాత్రలన్నవి ఇలాంటి సినిమాలతోనే సాధ్యమవుతుంటాయి. అలాంటి పాత్రలో నభానటేష్ ఛాన్స్ అందుకోవడంతో అదృష్టవంతురాలేనే చెప్పాలి.అదెలా ఉన్నా? సినిమా సక్సస్ మాత్రమే నభా నటేష్ కెరీర్ డిసైడ్ చేసేది. ఇప్పటికే చాలా ఛాన్సులొచ్చాయి. కానీ ఇదే చివరి ఛాన్స్. అదీ ఏడాది గ్యాప్ తర్వాత రిలీజ్ అవుతున్న చిత్రమిది. ఈ సినిమా విజయం సాధిస్తే నభా నటిగా మళ్లీ బిజీ అవుతుంది. కొత్త అవకాశాలకు అవకాశం ఉంటుంది. ఇతర భాషలకు కూడా ప్రమోట్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. పాన్ ఇండియాలో ఓ గుర్తింపు దక్కుతుంది. నభా నటేష్ కేవలం తెలుగు, కన్నడ చిత్రాలు తప్ప మరే భాషల్లోనూ పని చేయలేదు. స్వయంభూ సక్సెస్ తో అన్ని భాషల్లోనూ బిజీ అవ్వాలని ఆశిద్దాం.

రష్మికకు మెంటలెక్కి పోయిందా?



రౌడీ హీరో విజయ్‌దేవరకొండ నటిస్తున్న లేటెస్ట్ క్రేజీ మూవీ %-%రౌడీ జనార్ధన%-%. రవి కిరణ్ కోలా దర్శకుడు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ ఈమూవీని నిర్మిస్తున్నారు. కెరీర్‌లో తొలిసారి గోదావరి యాసని ఈ సినిమా కోసం విజయ్ దేవరకొండ ట్రై చేస్తున్నాడు. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ని రీసెంట్‌గా మేకర్స్ విడుదల చేయడం తెలిసిందే. 80వ దశకం నేపథ్యంలో సాగే రస్టిక్, అండ్ రూత్‌లెస్ మూవీగా తెలుస్తోంది.రీసెంట్‌గా విడుదల చేసిన గ్లింప్స్‌లో విజయ్ దేవరకొండని చూపించిన తీరు, తను గోదావరి యాసలో డైలాగ్స్ చెప్పిన విధానం ఫ్యాన్స్, సినీ లవర్స్‌తో పాటు ఇండస్ట్రీ వర్గాలని కూడా విశేషంగా ఆకట్టుకుంటూ హాట్ టాపిక్‌గా మారింది. విజయ్ పక్కా మాసీవ్ అవతార్‌లో ఇంటెన్స్ ఉన్న క్యారెక్టర్‌లో కనిపిస్తున్న తీరు సినిమాపైఅంచనాల్ని పెంచేస్తోంది. చాలా రోజుల తరువాత మళ్లీ రౌడీ స్ట్రైక్స్ అగైన్ అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాము ఏదైతే రౌడీ నుంచి ఆశిస్తున్నామో అది మళ్లీ ఇన్నాళ్లకు ఈ సినిమాతో నెరవేరబోతోందని హ్యాపీగా ఫీలవుతున్నారు.ఈ నేపథ్యంలో నేషనల్ క్రష్.. విజయ్ లవ్ ఇంట్రెస్ట్ రష్మిక మందన్న రౌడీ జనార్ధన గ్లింప్స్‌పై ఎలా స్పందిస్తుందా అని అంతా ఎదురు చూస్తున్నారు. విజయ్ మాసీవ్ లుక్, డైలాగ్స్‌పై రష్మిక ఎలాంటి పోస్ట్ పెడుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలోనే రష్మిక అంతా ఎదురు చూస్తున్నట్టుగానే %-%రౌడీ జనార్ధన%-% గ్లింప్స్‌పై సోషల్ మీడియా వేదికగా స్పందించింది. విజయ్‌ని, ఇందులోని స్టఫ్‌ని చూసి తనకు మెంటలెక్కిపోయిందట.యూ రౌడీ ఫెల్లో..ఇదొక మెంటల్ స్టఫ్. ఏం విజువల్స్.. ఏం మ్యూజిక్..ఏం వైబ్.. ఏం యాక్టింగ్.. విజయ్‌దేవరకొండ, రవికిరణ్ కోలా మీ ఇద్దరు యమ క్రేజీ.. నేను దీన్ని చాలా ప్రేమిస్తున్నాను.. ఇష్టపడుతున్నాను. కీర్తిసురేష్ క్యూటీ నీకు అల్ ద బెస్ట్%-% అంటూ రష్మిక స్పందించింది. తను రౌడీ జనార్ధన పిక్‌ని జత చేసి రష్మిక షేర్ చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఇదిలా ఉంటే త్వరలో రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ జంట కాబోతున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలోనే రష్మిక మందన్న %-%రౌడీ జనార్ధన%-%పై ఎలా స్పందిస్తుందా? అని ఫ్యాన్స్, సినీ లవర్స్, ఇండస్ట్రీ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూశాయి. అంతా అనుకున్నట్టే తను స్పందించడంతో ఫ్యాన్స్ మాత్రం ఖుషీ చేసుకుంటున్నారు. రష్మికకు నచ్చిందంటే సినిమా పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ కావడం పక్కా అని సంబరపడుతున్నారు. ఈ మూవీ తరువాత రష్మికతో కలిసి విజయ్ దేవరకొండ పీరిడిక్ ఫిల్మ్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. రాహుల్ సంక్రీత్యన్ దీనికి దర్శకత్వం వహిస్తున్నాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM